నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
శుక్రవారం | జూన్ 14, 2024 | www.navatelangana.com

ఏరులై పారుతున్న మురుగునీరు

- బాలానగర్లో సంత బజార్‌లో అండర్ డ్రైనేజ్..
- పట్టించుకోని పాలకులు



నవతెలంగాణ - బాలానగర్.

బాలానగర్ మండల కేంద్రంలో సంత బజార్ అండర్ డ్రైనేజీ మురుగునీరు కాలనీ గుంట ఏరులై పారుతున్న పట్టించుకోకపోవడంతో ఏరులై పారుతుంది. సర్పంచులు లేకపోవడంతో పట్టించుకోకపోవడంతో అండర్ డ్రైనేజ్ లీక్ ఏరులై పారుతుంది.

విద్యార్థులకు పాఠ్యపుస్తకాల పంపిణీ

నవతెలంగాణ- పెంట్లవెల్లి



మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు,నోటుపుస్తకాలను, దుస్తులను ఉపాధ్యాయులు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా యులు సీ.వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు క్రమం తప్ప కుండా పాఠశాలకు రావాలని నేటి విద్యార్థులే రేపటి భావిభారత నిర్మాతలని ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగన్మోహన్ రెడ్డి, అల్వాల అర్జున్ గౌడ్, నరసింహ, శ్రీనివాసులు, మధుసూదన్ శర్మ, శ్రీధర్, స్వప్న, ప్రభావతి, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష లీకేజీపై సమగ్ర విచారణ జరిపించాలి

- కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయక ముందే పేపర్ లీకేజీలా
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. రాజు



నవతెలంగాణ- మహబూబ్ నగర్

దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.రాజు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం తెలంగాణ చౌరస్తాలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మే 5న పరీక్షను నిర్వహించడం జరిగిందన్నారు..దాదాపు దేశవ్యాప్తంగా 24 లక్షల మంది విద్యార్థులు పరీక్షను రాశారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు,విద్యార్థి తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.వారి అనుమానాలకు సజీవ సాక్ష్యం ఆరుగురు విద్యార్థులకు 720 మార్కులకు 720 మార్కులు రావడం మరల వారి యొక్క పరీక్ష కేంద్రం ఒకటే కావడం వలన వారి అనుమానాలకు బలాన్నిస్తుంది. కావున తక్షణమే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై కేంద్ర ప్రభుత్వం స్పందించి పరీక్ష రాసిన మెడికల్ విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. అదేవిధంగా రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే నీట్ పరీక్షను రద్దు చేయాలనీ దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వానికి చెప్పిన కూడా వారి మాటని పెడచెవిన పెట్టి, నిర్లక్ష్యం చేయడం ద్వారా వేలాది మంది ప్రతిభగల విద్యార్థులు మెడికల్ విద్యకు దూరమవుతున్నారు. ప్రస్తుత విద్యాసంవత్సరం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలపై, పేపర్ లీకేజీలపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత విచారణ జరిపించాలన్నారు. లీకేజ్ బాధితులు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలి. ఏఐఎస్ఎఫ్ మహబూబ్ నగర్ జిల్లా సమితి డిమాండ్ చేస్తుందన్నారు.. కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శులు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్. జిల్లా నాయకులు సురేష్. రాజశేఖర్. రమేష్. మధు. శంకర్. శేఖర్. తదితరులు పాల్గొన్నారు..

గిరిజన గ్రామ పంచాయతీల రేషన్ దుకాణాలను ఏర్పాటు చేయాలి

- తహసీల్దార్ కార్యాలయం వద్ద గిరిజన నాయకులు ధర్నా



నవ తెలంగాణ- మిడ్జిల్

స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు దాటిన నేటికీ గిరిజనులు, లంబాడీలు ,ఆదివాసులు, రేషన్ సరుకుల కోసం తండాల నుండి గ్రామాలకు రావాలంటే ఎంతో ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోలేదని తెలంగాణ రాష్ట్రం ఏర్పడినంక గిరిజన తండాలను ప్రత్యేక గ్రామపంచాయతీలుగా గుర్తించిన నేటికీ గిరిజన తండాలో రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయలేదని గిరిజనుల సౌకర్యం కోసం తండాలలోనే రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలని బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి, బీజేపీ మండల అధ్యక్షులు నరేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోనీ తహసిల్దార్ కార్యాలయంలో ఎదుట గిరిజన నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మిడ్జిల్ మండలలో ఉన్నటువంటి తండా గ్రామపంచాయతీ లలో చౌక ధర దుకాణం ఏర్పాటు చేయకపోవడం వల్ల పాత గ్రామపంచాయతీ లలో ప్రభుత్వం అందిస్తున్న చౌక ధర దుకాణం రేషన్ సరుకులు తండ వాసులు తీసుకోవాలంటే మహిళలు, వృద్ధులు 5 నుంచి 6 కిలోమీటర్లు నడుచుకుంటూ వచ్చి సరుకులు తీసుకొని పోవడానికి ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం తక్షణమే రేషన్ దుకాణాలను మంజూరు చేసి నూతన డీలర్లను నియమించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తాసిల్దార్ రాజు నాయక్ అందజేశారు. తాసిల్దార్ రాజు నాయక్ మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని గిరిజనులకు హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం అధ్యక్షులు నరేష్ నాయక్, లక్ పతి నాయక్, శ్రీను నాయక్, శంకర్ నాయక్, హనుమంతు నాయక్, శ్రీకాంత్ నాయక్, చంద్రశేఖర్ నాయక్, రమేష్ నాయక్, చందు నాయక్, మల్లేష్ నాయక్, రమేశ్ నాయక్ ,అరవింద్, యాదయ్య, నవీన్ తదితరులు పాల్గొన్నారు.


బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి : సీఐటీయూ

నవ తెలంగాణ మహబూబ్ నగర్

గత టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ఆశా వర్కర్లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లా నాయక్, నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా ఆశా వర్కర్ల ధర్నా చేశారు.అనంతరం విలేకర్ల సమవేశంలో వారు మాట్లాడుతూ ఆశాలకు నష్టం కల్గించే ఎగ్జామ్స్ పెట్టే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించు పోవాలని వారు డిమాండ్ చేశారు...పెరుగుతున్న ధరలకనుగుణంగా ఆశాలకు ఇస్తున్న పారితోషికాలను రూ. 18,000/-లకు పెంచి, ఫిక్స్ వేతనం ఇవ్వాలని కోరారు. ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ.50 లక్షలు చెల్లిస్తూ సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. .రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు చెల్లించాలని, ఇస్తున్న పారితోషికాల్లో సగం పెన్షన్ చెల్లించాలని కోరారు. అనేక సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న రిజిస్టర్స్‌న్న అత్యంత తొందరగా ప్రింట్ చేసి ఆశాలకు అందించాలని తెలిపారు. జిల్లా అధికారులు ఆశాలతో స్పూటమ్ డబ్బాలను మోపించకూడదని పై నుండి నిర్దిష్టమైన సర్క్యులర్ జారీ చేయాలన్నారు. ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. గతంలో ఇచ్చినట్లు ఆశాలకు ప్రతినెలా 2వ తేదీన పారితోషికాలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఖర్చులు రూ.50 వేలు చెల్లిస్తూ సర్క్యులర్ జారీ చేయాలని కోరారు.

చిగురిస్తున్న ఆశలు

- గృహజ్యోతి, రుణమాఫి, రైతుబందుకోసం ఎదురుచూపులు
- ఈనెల నుండే అమలు చేస్తామంటున్న పాలకులు
- ఆగస్టు 15లోగా రుణమాఫీ
- ఇచ్చిన హామీలను అమలు చేయాలంటున్న ప్రజాసంఘాల నాయకులు





నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మొదట రైతు బరోసా కింద ఎకరాకు రూ. 15 వేలు ఇస్తామన్నారు.ప్రభుత్వం అధికారంలోకి రాగానే రైతు బరోసాపై ఇంకా విధి విధానాలు ఖరారు కాకపోవడంతో గత ప్రభుత్వం ఇచ్చిన రైతు బందును యదాతదంగా అమలు చేశారు. ఈసారి ఖరీఫ్‌కు రైతు బరోసా అమలు చేయాల్సి ఉంది. ఎన్ని ఎకరాల లోపు వారికి ఇస్తారు.ఐటి చెల్లించే వారికి సైతం రైతు బరోసా ఇస్తారా లేక పిఎం కిసాన్ పథకం మాదిరిగా కొన్ని నిబంధనలకు లోబడి పథకం వర్తింప చేస్తారా అన్న అనుమానం తొలగలేదు. ఏది ఏమైనా... మరో 15 రోజుల్లో రైతు బరోసా పథకాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా కౌలు రైతులకు సైతం ప్రతి ఏటా రూ. 12 వేలు ఇస్తామని చెప్పారు. దీనిపై సైతం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సింది. ఇక గృహజ్యోతి,రూ. 500లకే గ్యాస్,ఇందిరమ్మ ఇండ్లు, మహిళలకు చేయూత కింద ప్రతి నెల రూ. 4 వేలు రూ.10 లక్షలు రాజీవ్ అభయహస్తం కింద ఇవ్వాల్సింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 45,500ల ఇండ్లు నిర్మాంచాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఇక గృహజ్యోతి కింద మహబూబ్‌నగర్ జిల్లాలో 2,68,248 కుటుంబాలకు గృహజ్యోతి అందాల్సింది. నాగర్‌కర్నూల్‌లో 1,93,506 కుటుంబాలకు, నారాయణపేటలో 1,45,072 కుటుంబాలకు, వనపర్తిలో 1,41,419 కటుంబాలకు ,జోగులాంబ గద్వాల జిల్లాలో 1,33,457 కుటుంబాలకు గృహ జ్యోతి అందాల్సి ఉంది. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు పథకాలను అమలు చేయాలని పార్టీలు పలు ప్రజా సంఘాలు కోరుతున్నారు.

ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి.

తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి. ముఖ్యంగా ఎన్నికల పేరుతో ఇప్పటి వరకు ప్రభుత్వం పాక్షికంగానే అమలు చేసింది. రైతుబరోసా పెంచి ఇవ్వడంతో పాటు చేయూత, ఫించన్లు తదితర వాటిని అమలు చేసేలా చర్యలు తీసుకోవాలి. లేనిచో ప్రజాగ్రహానికి గుకికాక తప్పదు.

అసెంబ్లీ నోటిఫికేషన్ వెలువడిన నాటి నుంచి ఇప్పటి వరకు వరుస ఎలక్షన్లు రావడం వల్ల పాలన గాడిలో పడలేదు.ఎంపీ ఎలక్షన్లు జరిగిన తర్వాత అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలోనూ...ఆశలు చిగిరిస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయడానికి ఇప్పుడు ఎటువంటి ఆటంకాలు లేవు. సిఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత మొదట రూ. 10బీమాతో పాటు మహాలక్ష్మి పథకం ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు.రూ. 500లకే సిలిండర్,గృహజ్యోతి అమలు చేద్దామనుకునే సమయానికి ఎమ్మెల్సీ ఎన్నికలు వెనువెంటనే పార్లమెంటు ఎన్నికల కోడ్ రావడంతో హామీల అమలు ఆగిపోయింది. ఇప్పుడు కోడ్ ముగియడంతో హామీల అమలుకు ఎటువంటి ఆటంకాలు లేవు. దీంతో ప్రభుత్వం ఇచ్చే పథకాల వల్ల లబ్ధిదారులు ఆసక్తితో ఎదురు చూస్తున్నారు.

ధరణి పెండింగ్ దరఖాస్తులు పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్





నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజలకు సంబంధించిన దరఖాస్తులు అత్యంత ప్రాధాన్యత నిచ్చి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి.రవి నాయక్ ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి వెబెక్స్ సమావేశం నిర్వహించి ధరణి పెండింగ్ దరఖాస్తులు,మీ సేవ ,ప్రజా వాణి,ఇసుక పెనాల్టీ లు,డబుల్ బెడ్ రూం గృహ ల కేటాయింపు తదితర అంశాలపై సమీక్షించి సూచనలు చేశారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ ద్వారా పెండింగ్ దరఖాస్తులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి పరిష్కరించాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు,అర్.డి.ఓ.లు,తహశీల్దార్ లు అవసరమైతే ఎక్కువ సమయం కేటాయించి ముఖ్యంగా పాత దరఖాస్తులు పెండింగ్ లో ఉంటే త్వరి తంగా పరిష్కారం చేయాలని ఆదేశించారు. దరఖాస్తులు తిరస్కారం చేయకుండా పరిశీలించి మెరిట్ ఆధారంగా పరిష్కరించాలని అన్నారు.తహశీల్దార్ లు క్షేత్ర స్థాయి లో సర్వే వెరిఫికేషన్ చేసి ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయాలని అన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు మండలంల వారీగా సమీక్షించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఇసుక పెనాల్టీ లు పై సూచనలు చేశారు.ఈ సమావేశం లో అర్‌డిఓ.నవీన్,గనులు,భూ గర్భశాఖ ఏ.డి.సంజయ్ తదితరులు ఉన్నారు.రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులు మండలంల వారీగా సమీక్షించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఇసుక పెనాల్టీ లు పై సూచనలు చేశారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆశ వర్కర్లకు నష్టం కలిగించే పరీక్షను రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులుదీప్లా నాయక్, నల్లవెల్లి కురుమూర్తి
- సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు ధర్నా



నవ తెలంగాణ-మహబూబ్‌నగర్

తెలంగాణలో ఆశలకు నష్టం కలిగించే పరీక్షలు వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లా నాయక్,నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు.గురువారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లా నాయక్ ,నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశవర్కర్లకు గత 19 సంవత్సరాలుగా పనిచేస్తున్నారన్నారు. ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ప్రభుత్వ నిర్వహిస్తున్న అనేక ట్రైనింగ్ పొందారు. రిజిస్టర్ రాయడం సర్వేలు చేయడం ఆన్‌లైన్‌లో పని చేయడం, బీపీ షుగర్ థైరాయిడ్ తదితర అన్ని రకాల జబులో గుర్తిస్తూ సేవలందిస్తున్న ఆశ వర్కర్లకు గత ప్రభుత్వము ఇదే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని తీసుకొస్తే ఆ ప్రభుత్వాన్ని గద్దె దింపామన్నారు. మళ్లీ అదే తప్పును ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని వారి మండి పడ్డారు. ఆశ వర్కర్లను రిక్రూట్మెంట్ తీసుకునే సందర్భంలో ఆనాడు ఇప్పుడున్న ప్రభుత్వమే ఉండే కదా అప్పుడు ఎగ్జామ్ విధానాన్ని ఎందుకు గుర్తించలేదని వారు ప్రశ్నించారు. తక్షణమే ఆశ వర్కర్లకు ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు గర్భిణీ బాలింతలు, చిన్నపిల్లలకు తదితర ప్రజలకు సేవలు అందిస్తూ కరోనాకాలంలో కరోనా నియం త్రించడంలో అనేక సేవలు అందించి ఈ రాష్ట్రాన్ని డబ్బులు సంస్థ నుంచి అవార్డులు వస్తే అవి రాజకీయ నాయకులకు అధికారులకే కట్టబెట్టారు కానీ ఆశ వర్కర్లకు ఏ రోజు కూడా అవార్డులు రివార్డులు గుర్తించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు . ఇన్ని పనులు చేస్తున్న ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేయాలని చిత్తశుద్ధి ఈ పాలకు లేదా అని ప్రశ్నించారు ఇదే నిర్ణయం ప్రభుత్వం చేస్తే గాన ఎగ్జామ్ పెట్టే విద్యనాన్ని రద్దు చేసే వరకు అనేక పోరాటాలు చేసి నిర్ణయం వెనక తీసుకున్న వరకు వెనకాడమని వారు అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు హామీల్లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు మళ్లీ కొత్త సమస్యలను తేవడం న్యాయం కాదని వారు ఎదవ చేశారు. ఆశా వర్కర్లకు ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని వల్ల ప్రయోజనం లేదు అని వారు అన్నారు. ఆ ఎగ్జామ్ పెట్టడం వల్ల ఏంటి ప్రయోజనాలు మా ఆశ వర్కర్లకు చెప్తే మేమే ముందుండి ఆ ఎగ్జామ్ విధానాన్ని ప్రోత్సహిస్తామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఎగ్జామ్ రాసి పాస్ అయిన వరకు 5000 రూపాయలు ఇచ్చి వాటితో పనులు చేయించుకోవాలన్నారు. ఫెయిల్ అయిన వారిని ఇంటికి పంపే కార్యక్రమం ఈ ప్రభుత్వాలు తీసుకుంటున్నాయని వారన్నారు. ఈ ప్రభుత్వాలు. పెరిగిన ధరలకు అనుగుణంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ గ్రాడ్యుటీ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యద ర్శులు నాయకులు సాధన, సుగుణ, యాదమ్మ ,పద్మ, మాట్లా డుతూ ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం నిర్ణయించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్ అదేవిధంగా హెల్త్ కార్డులు ఇవ్వాలని వాళ్ల ప్రభుత్వాన్ని కోరారు. ఆశ వర్కర్లతోఆన్‌లైన్ పనులు రికార్డులు రాయించకూడదన్నారు. ఆశాలపై అది, కారుల వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు చదువుకున్నటువంటి వారికి ప్రమోషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు చనిపోతే వారిని అంత్యక్రియల ఖర్చుల కోసం 50 వేల రూపాయలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీఐటీయూ టౌన్ కార్యదర్శి జి రాజ్‌కుమార్,సుతారి తిరుమలయ్య, ఆశవర్కర్స్ యూనియన్ నాయకులు సుగుణ,బాలమణి, హేమలత, అలివేలు, మల్లేశ్వరి, సౌజన్య, సునీత, భాగ్య లక్ష్మి తదితరులు ఆశ వర్కర్లు పాల్గొన్నారు.





విద్యార్థులను సన్మార్గంలో నడిపేది ఉపాధ్యాయులే

- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవతెలంగాణ-వనపర్తి



ప్రతి విద్యార్థిని సన్మార్గంలో నడిపేది ఉపాధ్యాయులేనని ఉపాధ్యాయులు శ్రద్దాశక్తులతో విద్యార్థులకు విద్యాబోధన చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి అన్నారు. వనపర్తి పట్టణం గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన ప్యూపిల్స్ స్కూలును ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులకు అర్థమయ్యే విధంగా విద్యాబోధన ఉండాలన్నారు. ప్రయివేట్ పాఠశాలల్లో బోధించే విద్యను వ్యాపార దృష్టితో చూడకూడదని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ మహమ్మద్ అజాం, పాఠశాల ఉపాధ్యాయులు, పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పదేళ్ల పాలనలో అంతా అస్తవ్యస్తం

- ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుందాం
- గోపాల్పేట సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి



వనపర్తి : గత బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పట్టణాలు, పల్లెలు,ప్రభుత్వ పాలన మొత్తంగా అస్తవ్యస్తంగా మారిందని, నేడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో మనందరం సమిష్టి సహాయ సహకారాలతో ఒక్కొక్కటిగా అభివృద్ధి చేసుకుంటూ వెళ్దామని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. పనులు చేసిన కాంట్రాక్టర్లకు కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని వాటిని కూడా ఒక్కొక్కటిగా అందిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించిందని ఆయన పేర్కొన్నారు.మండలంలోని ఎంపీటీసీలకు ప్రజాప్రతిలకు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, మండల అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల ఫీజులు నియంత్రించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు మండలం పరిధిలో భారత విద్యారి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రవేటు పాఠశాలల ఫీజులు నియంత్రించాలని మండల విద్యాధికారి భాస్కర్ సింగ్‌కు వినతిపత్రం ఇచ్చారు..ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా అధ్యక్షులు రాఘవ మాట్లాడుతూ ఆత్మకూరు ప్రైవేట్ పాఠశాల ఫీజులను నియంత్రించాలని ఆత్మకూరు కొన్ని ప్రైవేటు పాఠశాలలో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని ఈరోపించారు.దీంతో తల్లిదండ్రులు చాలామంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు .కొంతమంది తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ సంఘం దృష్టికి తీసుకొని వచ్చారని అన్నారు.ఇది గత సంవత్సరం కూడా వేలకు వేలు డబ్బులు వసూలు చేశారని అన్నారు. కావున నూతన విద్యా సంవత్సరం ప్రారంభం లో ప్రైవేటు పాఠశాలలు పుస్తకాల దుస్తుల మీద ఫీజులు వేలకు వేలు వసూలు చేస్తున్నారని,తల్లిదండ్రులు ఎస్ఎఫ్ఐ సంఘం దృష్టికి తీసుకొని రావడం జరిగింది.కావున ప్రైవేట్ పాఠశాలలో ఫీజులను అరికట్టాలని తల్లి దండ్రులకు న్యాయం చేయాలని విద్య హక్కు చట్టం అమలు చేయాలని మరియు కోరుతూ మరియు ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసంతాలు కల్పించాలని మండల విద్యాధికారి గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. లేదంటే తల్లిదండ్రుల సహకారం తీసుకొని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో %బాఖీక్ష్మీ% వనపర్తి జిల్లా సహాయ కార్యదర్శి అనిల్ ,జిల్లా నాయకులు రమేష్, మండల నాయకులు ప్రణయ్ ,రవి తదితరులు పాల్గొన్నారు.

విద్యా వ్యవస్థను పటిష్టపరుచుకుందాం

- ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

నవ తెలంగాణ - వనపర్తి

వనపర్తి జిల్లాలో విద్యా వ్యవస్థను పటిష్టపరచుకుందామని, జిల్లాలోని నిరుపేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందించి ఉత్తమ విద్యాను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జిల్లాలోని కస్తూర్బా విద్యాలయాల ప్రత్యేక అధికారులకు, ఎస్ టి, ఎస్ సి, బి సి, మైనార్టీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓలు జిల్లా విద్యాధికారి తో ఎమ్మెల్యే ప్రత్యేకంగా సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశా లలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కావల సిన నివేదికలను తయారు చేసి ఇవ్వాలని అధికారులకు ఆయన సూచించారు. పాఠశాలలో విద్యను అభ్యసించేందుకు చాలామంది విద్యార్థులు అభ్యర్థనలు తీసుకువస్తున్నారని, అలాంటి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జిల్లా పరిధి లోని పాఠశాలలో, కళాశాలలో వారికి విద్యను అభ్యసించేందుకు అవకాశం కల్పించాలని, అందుకు సంబంధించిన అనుమతులు తాను తీసుకువస్తానని ఎమ్మెల్యే వారికి సూచించారు. ప్రతి ఒక్కరూ నిరుపేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని పూర్తిస్థాయిలో విద్యావ్యవస్థను ప్రతిష్టపరిచేందుకు సహాయ సహకారాలు అందించాలని ఆయన వారిని కోరారు.

ఖరీఫ్‌లో రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని ధర్నా



నవతెలంగాణ- అమరచింత

ఖరీఫ్ సీజన్లో రైతులకు కొత్తగా పంట రుణాలను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గురువారం అమరచింతలోని యూనియన్ బ్యాంకు ఆఫ్ ఆఫ్ ఇండియా దగ్గర అఖిలభారత తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐ కేఎస్ జిల్లా కోశాధికారి బి వెంకటేష్ మాట్లాడుతూ స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రైతులకు ఖరీఫ్ సీజన్లో బ్యాంకు ద్వారా కొత్త రుణాలు తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం ఏకకాలంలో 2 లక్షల రూపాయలను రుణమాఫీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అమరచింత మండల కేంద్రంలో ఒకే ఒక యుబిఐ బ్యాంకు ఉండడం ద్వారా రైతులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నావని ఆయన ఆందోళన చెందారు.గత అనేక ఏండ్లుగా నర్వ అమరచింత మండలాలకు చెందిన బ్యాంకు ఖాతాదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి పట్టణంలో ఎస్బిఐ బ్యాంకును ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం బ్యాంక్ మేనేజర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘంజిల్లా నాయకులు రాజు, మోహన్, మండల నాయకులు నాగరాజు, శివ, విష్ణు, శంకర్, వెంకటేష్, యువరాజు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీలో అభివృద్ధి పనులను చేయాలని ధర్నా

నవతెలంగాణ అమరచింత:

అమరచింత మున్సి పాలిటీలో అపరిష్కృతం గా పడి ఉన్న సమస్య లన్నిటిని పరిష్కరించా లని డిమాండ్ చేస్తూ గురువారం సిపిఐ పార్టీ పురపాలక కార్యాలయం ముందు ధర్నా నిర్వహిం చారు. పట్టణంలోని ప్రతి వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని సీపీఐ పట్టణ కార్యదర్శి ఏ. భాస్కర్ ధర్నా చేశారు.4, 5,6,7 వార్డులలో మహిళలకు మరుగుదొడ్లు లేక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన విచారం వ్యక్తం చేశారు. కొత్త బస్టాండ్ నుండి మస్తీపూర్ క్రాస్ రోడ్ వరకు ఎల్ఈడి లైట్లు ఏర్పాటు చేయాలని, జడ్పీహెచ్ఎస్ ముందున్న సాయి కాంప్లెక్స్ ముందు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని, పట్టణంలో డివైడర్స్ నిర్మించిన దగ్గర రోడ్ల విస్తరణ చేసి రోడ్డుకు అడ్డంగా ఉన్న పాత పోలీసులు తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు. పట్టణంలో పలు వీధులలో అభివృద్ధి పనులను తక్షణమే చేపట్టాలని ఆయన డిమాండ్ చేస్తూ పురపాలక కమిషనర్ కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో మూడో వార్డు కౌన్సిలర్ కే విజయరాములు,సీపీఐ మండల కార్యదర్శి అబ్రహం, మండల నాయకులు శ్యాంసుందర్, కుతూబ్, నిసార్, సౌలు, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఏం.వి. రామన్ పాఠశాల పునః ప్రారంభ వేడుకలు

నవతెలంగాణ - ఆత్మకూరు

రిబ్బన్ కటింగ్ చేసి విద్యార్థులకు స్వాగతం పలికిన పాఠశాల చైర్మన్ డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్,ప్రిన్సిపల్ అన్సి శ్రీధర్ గౌడ్ పాఠశాల పునప్రారంభ సందర్భంగా ఆత్మకూరులోని ఎం.వి రామన్ పాఠశాలలో పునఃప్రారంభ వేడుకలను గురువారం విద్యార్థుల సమక్షంలో ఘనంగా నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్‌డాక్టర్ మొగిలి శ్రీధర్ గౌడ్ ఉన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

నవతెలంగాణ- అమరచింత

అమరచింత మండలంలోని ఈర్లదిన్నె, చింత రెడ్డి పల్లె, అమరచింత లోని ఎరువుల, విత్తనాల దుకాణాలలో మండల వ్యవసాయ అధికారి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం తనిఖీ నిర్వహించారు. ఈర్లదిన్నెలోని వెంకటేశ్వర ట్రేడర్స్, ధరణి ట్రేడర్స్, చింత రెడ్డి పల్లెలో శ్రీ ఆంజనేయ ట్రేడర్స్, అమరచింతలోని ఏఆర్ఎస్కే ట్రేడర్స్, సాయి ట్రేడర్స్ లలో స్టాక్ రిజిస్టర్ లను, లైసెన్సులను, బిల్లు బుక్కులను మండల వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఎరువుల దుకాణదారులు రైతులకు కొనుగోలు చేసిన విత్తనాలకు తప్పనిసరిగా రైతులకు రసీదులు ఇవ్వాలని దుకాణదారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విత్తన దుకాణదారులు పాల్గొన్నారు.

జిల్లా అభివృద్ధికి రూ.4361.66 కోట్లకు ఆమోదం

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- వార్షిక రుణ ప్రణాళికపై జిల్లా సమీక్ష కమిటీ

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి జిల్లా అభివృద్ధికి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను రూ. 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక కమిటీ ద్వారా ఆమోదించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన బ్యాంకర్ల జిల్లా స్థాయి సంప్రదింపులు, జిల్లా స్థాయి సమీక్షా కమిటీ సమావేశానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి, స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరానికి రూపొందించిన రుణ ప్రణాళికను కమిటీ ఆమోదించినది.గత సంవత్సరం 2368.04 వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాన్ని సాధించగా ఈ సంవత్సరం మరో 1993.62 కోట్లు అదనంగా కలిపి 4361.66 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యంగా పెట్టుకోవడం జరిగింది. ఇందులో ప్రాధాన్యత రంగాలకు 3961.06 కోట్లు కేటాయించడం జరిగింది. వనపర్తి జిల్లా వ్యవసాయ రంగం పై అధికంగా ఆధారపడి ఉన్నందున వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ 3454.95 కోట్లు అనగా 79.21 శాతం కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇందులో పంట రుణాలకు 2461.02 కోట్లు, వ్యవసాయ టర్మ్ లోన్ కింద 571.80 కోట్లు, మౌళిక సదుపాయాల కల్పనలో 96.01, అనుబంధ కార్యకలాపాలకు రూ. 326.12 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. యం.ఎస్.యం.ఈ సెక్టార్ కింద రూ. 353.84 కోట్లు రుణాలు ఇవ్వనున్నారు. ఇతర ప్రాముఖ్యత కలిగిన సెక్టార్ కు 152.27 కోట్లు కేటాయించగా ఇందులో విద్యా రుణాలు 22.95 కోట్లు, గృహ నిర్మాణాలకు రూ. 112 కోట్లు కేటాయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకర్లు ఈ రుణ ప్రణాళిక ప్రకారం లక్ష్యాలను చేరుకోవాలని, జిల్లాలో మంచి వర్షాలు కురుస్తున్నాయనీ, రైతులకు ఉదారంగా రుణాలు అందించి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలన్నారు. గ్రామీణ స్థాయిలో రైతులకు ఆర్థిక లావాదేవీల పై అవగాహన కల్పించేందుకు కృషి చేయాలని ఆదేశించారు. రైతులు పంట రుణాలు రెన్యువల్ చేసుకోలేక చాల నష్టపోతున్నారని అన్నారు. రైతు వేదికలను ఉపయోగించుకొని, వ్యవసాయ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఫైనాన్షియల్ లిటరసీ క్యాంపులు నిర్వహించాలని సూచించారు.క్రాప్ లోన్ మంజూరు కొరకు గ్రామ గ్రామస్థాయిలో మేళా నిర్వహించాలని సూచించారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న బలహీన వర్గాలకు చెందిన ప్రజలకు ఉదారంగా రుణాలు అందించి వారి ఆర్థిక స్వావలంబనకు నిబద్ధతతో కృషి చేయాలని సూచించారు.

బ్యాంకర్లు తమవంతు సహకారం అందించాలి

ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నా రెడ్డి

ఈ సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నా రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు బ్యాంకర్లు తమవంతు సహకారం అందించి జిల్లా అభివృద్ధిలో అన్ని బ్యాంకులు సమానంగా భాగస్వాములు కావాలని సూచించారు. గత రబీ సీజన్ లో సాగు నీటి లభ్యత సక్రమంగా లేకపోవడం చేత లక్ష్యం మేరకు పంటలు పండించలేకపోయామని, వానాకాలంలో రైతులకు బ్యాంకు ద్వారా పూర్తి సహకారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం రైతు రుణ మాఫీ కి త్వరలోనే క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయబోతుందని, రుణమాఫీ కాగానే బ్యాంకులకు రైతు రుణ బకాయలు జమ అవుతాయన్నారు. జిల్లాలో ఆహార శుద్ధి కేంద్రాల ఏర్పాటుకు రైతులను ప్రోత్సహించి అందుకు సరిపడ రుణాలు అందించాలని సూచించారు. మామిడిమాడ లో బ్యాంకింగ్ సేవలు నెలకొల్పేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్. లోక్ నాథ్ రెడ్డి

ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్న జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పాల ఉత్పత్తి పెంచేందుకు రైతులకు రుణాలు అందించాలని కోరారు. జిల్లాలో పాల ఉత్పత్తికి ఎన్నో అవకాశాలు ఉన్నా జిల్లా ప్రజల అవసరాలకు ఇతర రాష్ట్రాల నుండి తెప్పించుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. పాల డైరీని అభివృద్ధి చేసే విధంగా రైతులకు రుణాలు ఇచ్చి ప్రోత్సహించాలని సూచించారు.

స్థానిక శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి

ఈ సమావేశంలో పాల్గొన్న శాసన సభ్యులు తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకునేందుకు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలని, ఏమైనా సాంకేతిక ఇబ్బందులు వస్తె జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు రావాలని బ్యాంకర్లను సూచించారు. పాల ఉత్పత్తి దారులతో సమావేశం నిర్వహించి వారికి ఉన్న ఇబ్బందులను తెలుకొని జిల్లాలో పాడి పరిశ్రమ అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా ఆహార శుద్ధి కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు రైతులకు అవగాహన కల్పించి రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలని తెలియజేశారు.ఈ సమావేశానికి లీడ్ బ్యాంక్ మేనేజర్ అమోల్ పవార్ కన్వీనర్ గా వ్యవహరించగా ఆర్.బి. ఐ నుండి ఎల్.డి. ఓ పల్లవి, నాబార్డ్ ఏ.జి.యం. మనోహర్ రెడ్డి, కే.వి.కే. సైటిస్ట్ దాదాసాహెబ్ ఖోగారే, యునియన్ బ్యాంక్ డిప్యూటీ రీజినల్ హెడ్ శ్రీనివాస్ మూర్తి, ఎస్.బి. ఐ ఎ.జి.యం , అన్ని బ్యాంకుల మేనేజర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి

- జిల్లా కలెక్టర్ స్పెషల్ నిధుల నుంచైనా వెంటనే జీతాలు చెల్లించాలి
- మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి
- సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు ,జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మండ్ల రాజు



నవతెలంగాణ - వనపర్తి

ఆరు నెలల నుండి పెండింగ్ లో ఉన్న గ్రామ పంచాయితీ వర్కర్స్ వేతనలను వెంటనే చెలించాలని వనపర్తి జిల్లా కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ నాగేష్ కు వినతి పత్రం ఇచ్చారు. అంతకు ముందు మర్రి కుంట మెయిన్ రోడ్డు నుండి ప్రదర్శన నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు ,జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి మండ్ల రాజు లు మాట్లాడుతూ చాలిచాలనీ వేతనాలతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ తమ జీవితాలను కొవ్వొత్తుల కరిగించుకున్న గ్రామ పంచాయతీ కార్మికులపై నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సవతి తల్లీ ప్రేమ చూపుతుందాని విమర్శించారు. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో గ్రామ పంచాయతీ కార్మికులు వారి పిల్లల కు విద్యకు సంబంధించిన వస్తువులు (సమగ్రి) ఇప్పించడం కోసం కూడా వారితో డబ్బులు లేవన్నారు. ఈ ప్రభుత్వం వారి పిల్లలను చదువుకు దూరం చేసే విధంగా విధానాలను అవలంబిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనలు ఇవ్వాలని లేని యెడల రానున్న వర్షం కాలం సీజన్ లో గ్రామ పంచాయతీ సిబ్బంది మరో మారు ఆందోళన బాట పట్టక తప్పదని హెచ్చరించ్చారు గ్రామ పంచాయతీ కార్మికులకు మల్టిపర్పస్ విధానాని రద్దు చేసి పీఎఫ్, ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రామ పంచాయతీ కార్మికులపై అధికారుల వేధింపులను ఆపాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26000 ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించాలని, ఎన్నికల సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికుల కు ఈ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తూచా తప్పకుండా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి సూర్యవంశం రాము, సిఐటియు జిల్లా నాయకులు ఎన్ రాములు, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి పుష్ప, జిల్లా నాయకులు హరిప్, కిషన్ నాయక్, సుగ్రీవుడు, వెంకటేష్, దాసు, శ్రీను, లక్ష్మయ్య, నాగన్న, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు పరీక్ష పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు

నవ తెలంగాణ - వనపర్తి



ఆశలకు నష్టం కలిగించే ఎగ్జామ్ పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్టాంజనేయులు అన్నారు. వనపర్తి జిల్లా తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బుచ్చమ్మ అధ్యక్షతన మర్రికుంట మెయిన్ రోడ్డు నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేపట్టారు. అనంతరం వినతి పత్రాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్కు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు పుట్టాంజనేయులు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చమ్మ సునీతలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గిరిజన ప్రాంతంలో గత 33 సంవత్సరాలుగా మైదాన ప్రాంతంలో గత 19 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారన్నారు. ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్లు పొందారన్నారు. రిజిస్టర్స్ రాయడం సర్వేలు చేయడం ఆన్లైన్ పనిచేయడం బిపి షుగర్ థైరాయిడ్ తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు. ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నారు తగిన జాగ్రత్తలు ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తున్నారన్నారు. వీటితోపాటు గర్భిణీ, బాలింతలు చిన్న పిల్లలకు ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారన్నారు. కరోనా మహమ్మారి కాలంలో కరోనా నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషించారన్నారు. (డబ్ల్యూహెచ్ఓ) ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును కూడా ప్రకటించిందన్నారు. ఇన్ని పనులు నిర్వహిస్తూ ఇంత సీనేటి ఉన్న ఆశా వర్కర్లకు మళ్లీ కొత్తగా ఎగ్జామ్ నిర్వహించి కొత్తగా ఆశల జ్ఞాపకశక్తిని మళ్లీ నిరూపించుకోవాలని చెప్పడం సమంజసం కాదన్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణయం ముందుకు తెచ్చి అమలు చేయాలని చూసిందన్నారు. ఈ నిర్ణయానికి వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా ఆశలు పెద్ద ఎత్తున పోరాటాలు చేశారన్నారు. దీంతో ప్రభుత్వం వెనక్కి తగ్గి 2023 జూన్ 5న జరిగిన ఆశల టెలి కాన్ఫరెన్స్ సమావేశంలో మాజీ హెల్త్ మినిస్టర్ హరీష్ రావు, ఆశల ఎగ్జామ్ రద్దు చేస్తున్నామని ప్రకటించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల అనంతరం అనేక హామీలతో అధికారులకు వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు మళ్లీ కొత్త సమస్యలు తేవడం న్యాయం కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆశల సమ్మె సందర్భంగా గత ప్రభుత్వం ఇచ్చిన హామీలు, ఎన్నికల అనంతరం ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశలకు ఇస్తున్న పారితోషకాలను 18 వేలకు పెంచి ఫిక్స్ వేతనంగా నిర్ణయించాలని కోరారు. గతంలో ఇచ్చినట్టు ఆశలకు ప్రతినెల రెండవ తేదీన పారితోషకలు చెల్లించాలని అన్నారు. అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఆశలకు డబ్బులు వెంటనే చెల్లించాలన్నారు. సమస్యలు పరిష్కారం చేయకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వానికి పట్టిన పరిస్థితి కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శులు ఆర్యన్ రమేష్, సూర్యవంశం రాము, సీఐటీయూ జిల్లా నాయకులు ఎన్ రాములు, తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు భాగ్య దేవమ్మ లక్ష్మీదేవి శ్యామల అనిత ఇందిరా అనసూయ కల్పన జ్యోతి అరుణ రాధా మరియు 14 మండలాల ఆశ వర్కర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవీన్ రెడ్డి గెలుపు స్థానిక సంస్థల బలోపేతానికి మలుపు

మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



వనపర్తి :నవీన్ రెడ్డి గెలుపు స్థానిక సంస్థల బలోపే తానికి మలుపు అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. బీ.ఆర్.ఎస్ పార్టీ తరుపున స్థానిక సంస్థల ఎం.ఎల్.సిగా ఎన్నికైన నవీన్ రెడ్డి గురువారం శాసనమం డలిలో చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల బలో పేతం వల్లనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు.కష్టకాలంలో పార్టీ గెలుపుకోసం కృషి చేసిన జడ్పి టిసి,ఎంపీటీసీ,కౌన్సిలర్లు,పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ గెలుపులో కీలకపాత్ర పోషించిన సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిని నవీన్ రెడ్డి ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ప్రమాణ స్వీకారానికి ఎం.ఎల్. ఎ బండ్ల.కృష్ణమోహన్ రెడ్డి, ఎం.ఎల్.సి చల్లా.వెంకట్రామిరెడ్డి, మాజీ ఎం.పి రావుల. చంద్ర శేఖర్ రెడ్డి, మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎం.ఎల్.ఎలు అంజయ్య యాదవ్ , ఆళ.వేంకటేశ్వర రెడ్డి, అభిలాష్ రావు పాల్గొనగా పలువురు మాజీ ఎం.ఎల్. ఎలు నవీన్ రెడ్డి ఎం.ఎల్.సిని అభినందించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం

ఆత్మకూరు :మండల పరిధిలోని పిన్నేంచర్ల గ్రామంలో గురువారం ఉదయం ఆరోగ్య శాఖ వారి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలకు ఉపాధి హామీ కార్మికులకు సీజన్ వ్యాధుల గురించి ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే వ్యాధులు దోమలవలన వచ్చే వ్యాధులు, నీటి ద్వారా వచ్చే వ్యాధుల గురించి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆరోగ్య సూపర్వైజర్ ఏ సురేందర్ గౌడ్, పంచాయతీ కార్యదర్శి మురళీధర్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మహేందర్, గ్రామ అంగన్వాడీ టీచర్లు ,గ్రామ ప్రజలు ,తదితరులు పాల్గొన్నారు.

అసంక్రమిక వ్యాధులపై అవగాహన ఉండాలి

నవతెలంగాణ- వనపర్తి

జిల్లాలోని ప్రజలకు వ్యాపిస్తున్న అసంక్రమిక వ్యాధులపై ప్రతి వైద్య శాఖ పరిధిలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రామచంద్ర రావు సూచించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ ఆధ్వర్యంలో జిల్లా ఎన్సీడీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రామచంద్ర రావు జిల్లా పరిధిలోని వీపనగండ్ల, పానగల్, కడుకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు చెందిన అందరూ ఏఎన్ఎం లు, ఎంఎల్హెచ్‌పిలు, సూపర్వైజర్లు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు అసంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్ గురించి రీ ఓరియంటేషన్ శిక్షణ గురువారం నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్సీడీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్రీనివాస్ కొండ, అశోక్ జిల్లా ఎన్సిడి డాటా ఎంట్రీ ఆపరేటర్ సహకరించారు.

నులిపురుగుల నివారణ శిక్షణ కార్యక్రమం

నవతెలంగాణ- ఆత్మకూర్

పట్టణంలో గురువారం ఉదయం ఈనెల 20 రోజున జరిగే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని అంగన్వాడి సిడిపిఓ కార్యాలయం నందు ఆత్మకూర్ ,అమరచింత మండలాల అంగన్వాడీ టీచర్లకు అవగాహన, శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ మాత్రలు అంగన్వాడి సెంటర్ల యందు ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో వేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఇటి కార్యక్రమంలో సిడిపిఓ భారతి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం సురేష్ కుమార్, ఏ సురేందర్ గౌడ్ ఆరోగ్య సూపర్వైజర్ ,అంగన్వాడీ సూపర్వైజర్ నర్మద, వివిధ మండలాల అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దయాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతి

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో గురువారం ఉదయం పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కీర్తిశేషులు కే దయాకర్ రెడ్డి మొదటి వర్ధంతి వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో ఆయన చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని జగ్జీవన్‌రావు చౌక్ నందు ఆయన అభి మానులు గాలి పంపు శ్రీనివాసులు ఆయన చిత్రపటాన్ని కి పూలమల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రభుత్వ ఆసుపత్రి నందు రోగులకు బె డ్లు ,పండ్లు ,పంపిణీ చేశారు. అదేవిధంగా శ్రీ శిరిడి సాయి బాబా దేవాలయం నందు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు .కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు దయాకర్ రెడ్డి సతీమణి సీతా దయాకర్, ఆయన చిన్న కుమారుడు కే కార్తీక్ రెడ్డి ,బాల కృష్ణారెడ్డి, రామకృష్ణారెడ్డి ,ఆర్ పరమేష్, తులసిరాజు,రహమతుల్లా,శ్రీనివాసులు,అశోక్ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని కాపాడాలి : కాంగ్రెస్

నవ తెలంగాణ- పెద్దకొత్తపల్లి



పర్యావరణాన్ని కాపాడాలని మొక్కలు పర్యావరణాన్ని కాపాడుతాయని, వాతావరణ కాలుష్య నిర్మూలనకు పనికి వస్తాయని పర్యావరణాన్ని కాపాడుతాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. మండల పరిధిలోని వెన్న చర్ల గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతాప్ యువసేన నాయకులు గ్రామంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కలు పర్యావరణాన్ని కాపాడుతాయన్నారు. వాతావరణ కాలుష్య నిర్మూలనకు పనికి వస్తాయన్నారు. అదేవిధంగా కార్బన్ డయాక్సైడ్ పీల్చుకొని ఆక్సిజన్ ఇచ్చి మనుషులను కాపాడుతాయని, అందుకోసం ప్రతి ఒక్కరు తమ పెరటిలో, ఇంటిముందు మొక్కలు పెంచాలని వారు అన్నారు.కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు కూర రవికుమార్, వంగూరి రాంప్రసాద్, ఎద్దులయ్య దళారి వెంకటయ్య, రమణయ్య, మాసన్న, ప్రతాప్, యువసేన పాల్గొన్నారు.

గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోండి : ఎఈ శ్రీనివాస్

నవతెలంగాణ కల్వకుర్తి



గృహజ్యోతి పథకానికి అర్హత ఉన్నవారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని కల్వకుర్తి ఎఈ శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెలలో గృహజ్యోతి పథకానికి సంబంధించి అనేకమంది లబ్ధిదారులకు జీరో బిల్లులురావడం జరిగిందని ఆయన తెలిపారు. కొంతమందికి 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించినప్పటికీ వారికి జీరో బిల్లులు రాలేదని, అలాంటివారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.మున్సిపాలిటీకి చెందిన ప్రజలు మున్సిపల్ కార్యాలయంలో,రూరల్ ఏరియాకు చెందిన ప్రజలు ఎంపీడీవో కార్యాలయంలో ఆధార్ కార్డు, రేషన్ కార్డు, విద్యుత్ బిల్లుతో పాటు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న వివరాలను పొందుపరిచి మరోసారి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.ఈ అవకాశాన్ని విద్యుత్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే కల్వకుర్తి మండలంలో గృహ జ్యోతి పథకాన్ని అమలు చేశామని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి ఈశ్వర్



నవతెలంగాణ పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండల కేంద్రంలో గురువారం పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజాసంఘాల పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో తహశీల్దార్ హిమబిందువుకు వారు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఈశ్వర్ మాట్లాడుతూ పెంట్లవెల్లి మండల కేంద్రంలో సర్వేనెంబర్ 22 ,27 లలో ఉన్న 14 ఎకరాల 36 గుంటల భూమిని పేదలందరికీ పంచాలని రాష్ట్ర ప్రభుత్వాని వారు డిమాండ్ చేశారు. దాదాపు 20 సంవత్సరాల క్రితం రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసి పంపిణీ చేయలేకపోవడంతో 2023 సంవత్సరంలో ప్రజాసంఘాల పోరాట ఐక్యవేదిక ఆధ్వర్యంలో పేదలందరినీ సమీకరించి పెద్ద ఎత్తున రెండు నెలల పాటు ఆందోళన పోరాటాలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన దరఖాస్తులను పరిగణంలోకి తీసుకొని లబ్ధిదారులను గుర్తించి పేదలందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కేయుపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతు, తిమ్మస్వామి, గోపాలు, నాయకులు పి రాజు, గోవిందమ్మ, వెంకటమ్మ, మైముద్, సాలమ్మ, ఖతీజా, గుండమ్మ లావణ్య సురేష్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి :ఎంపీపీ

నవతెలంగాణ-పెంట్లవెల్లి



గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఎంపీపీ ఉమామహేశ్వరి అన్నారు. పెంటవెల్లి మండల కేంద్రంలో గురువారం సర్వసభ్య సమావేశాన్ని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ఉమామహేశ్వర అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీపీ ఉమామహేశ్వరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని గ్రామాలల్లో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని వారు అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఉమామహేశ్వరి, తహసిల్దార్ హిమబిందు, ఎంపీడీవో ప్రసన్నకుమారి, వైస్ ఎంపీపీ భీమ్ రెడ్డి, మతిన్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి



నేడు 14వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ మీటింగ్ హాల్లో మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశ కార్యక్రమానికి గౌరవ సభ్యులు, సంబంధిత శాఖల అధికారులుపూర్తి సమాచారంతో సమావేశానికి హాజరుకావాలని ఆయన అన్నారు. అనంతరం ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల గురుకుల విద్యాలయం లో 81 లక్షల రూపాయలతో నిర్మించే 4 గుఅదనపు గదులకు భూమి పూజ చేస్తారన్నారు. అదేవిధంగా జయశంకర్ బడిబాట కార్యక్రమంలో పాల్గొంటారని ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ తెలిపారు.

విద్యుత్ పోతే జియో సిగ్నల్ బంద్

నవతెలంగాణ - వంగూరు



వంగూరు మండల కేంద్రంలో విద్యుత్ పోతే జియో సిగ్నల్ బంద్ అవుతుందని జియో వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మొదట్లో జియో ఉచితమని అందరూ జియో వైపు మళ్ళిన తర్వాత ప్రస్తుతం కష్టాలు తప్పడం లేదని జియో వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత వారం రోజుల కిందట ఏడు ఎనిమిది గంటలు విద్యుత్ పోవడంతో రోజంతా జియో సిగ్నల్ రాకున్నా ఇబ్బందులకు గురయ్యామని వినియోగదారు లు చెప్తున్నారు. ఎప్పుడు పడితే అప్పుడు కరెంట్ పోవడంతో జియో సిగ్నల్ కూడా బందు కావడం విడ్డూరంగా ఉందని అన్నారు. జియో సంస్థ వారు వంగూరు మండలం పై దృష్టి కేంద్రీకరించి జనరేటర్ సౌకర్యం కల్పించి జియో సిగ్నల్ పోకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు: ఎస్సై



నవతెలంగాణ- పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండల కేంద్రంలో గురువారం విత్తనాల షాపులను స్థానిక ఎస్సై రామన్ గౌడ్, పెంట్లవెల్లి ఎంఏఓ రమేష్ తనిఖీలను నిర్వహించారు.లక్ష్మీగాయత్రి ఏజెన్సీస్, శ్రీ చాముండేశ్వరి రైతు సేవ కేంద్రం, లక్ష్మీనరసింహ స్వామి ట్రేడర్స్‌లో తనిఖీలను నిర్వహించారు. ప్రతి షాపులో విత్తనాల లైసెన్సు లను స్టాక్ బోర్డుల నిర్వహణ రికార్డులను పరిశీలన తదితర అంశా లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రామన్ గౌడ్ ఎంఏఓ రమేష్‌లు మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో నకిలీ విత్తనాలను అమ్మ కూడదని అలా అమ్మినచో చట్టపరమైన చర్యలు ఉంటాయని వారు అన్నారు.నకిలీ విత్తనాల వలన రైతులు నష్టపోతారని అలాంటి తప్పిదాలకు ఎవరు పాల్పడకూడదని వారు హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

నవ తెలంగాణ-బిజినేపల్లి



మండలంలోని లింగసానిపల్లి గ్రామానికి చెందిన వరలక్ష్మి, గంగోజి అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నది.హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రి లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకొని సందడి నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డితో విషయం చెప్పారు. ఆయన వెంటనే స్పందించి బాధితులకు 2,లక్షల 50 వేల ఆర్థిక సహాయాన్ని ఏమ్మెల్సీ అందజెశారు. కార్యక్రమంలో గ్రామపార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలకు మౌలిక వసతులను కల్పించడమే మా లక్ష్యం

- కలెక్టర్ ఉదయ్ కుమార్

నవ తెలంగాణ -కందనూలు/ఉప్పునుంతల



రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించడమే కాక అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉన్నందున నాణ్యమైన విద్య అందుతుందని కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు.గురువారం ఉప్పునుంతల మండల కేంద్రంలోని బాలుర ప్రాథమిక పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ముందుగా బాలుర ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి విద్యార్థుల గణితంలో విద్యార్థుల ప్రతిభను పరిశీలించి అభినందించారు.అమ్మ ఆదర్శ పాఠశాల విడుదలైన నిధులతో చేపట్టిన పనులను కలెక్టర్ పరిశీలించారు. అదేవిధంగా గతంలో మన ఊరు మనబడి ద్వారా చేపట్టాల్సిన పెయింటింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఉప్పునుంతల మండలంలోని



అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేసిన 33 పాఠశాలలకు ఒక్కో పాఠశాలకు లక్ష రూపాయల చొప్పున పాఠశాల కావలసిన మౌలిక వసతులు మరమ్మత్తులకు సంబంధించిన నివేదికలను వెంటనే సమర్పించాలని ఇంజనీరింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచాలని సూచించారు. అనంతరం అచ్చంపేట ఆర్డీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల పురోగతిపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అచ్చంపేట మండలంలో అమ్మ ఆదర్శ పాఠశాలల ఎంపిక చేసిన 56 పాఠశాలలను క్షేత్ర స్థాయిల సందర్శించి ఒక్కో పాఠశాలకు లక్ష రూపాయల చొప్పున అవసరమైన మౌలిక వసతుల పనులను గుర్తించి నివేదికను వెంటనే సమర్పించాలని అధికారులకు సూచించారు.కలెక్టర్ వెంట ఆర్డిఓ మాదవి, ఎంపీడీవో బాలచంద్ర సుజన్, యంఈఓ రామారావు, ఇంజనీరింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

ఆశాలకు పరీక్ష విధానం రద్దు చేయాలి

- ఆశావర్కర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కలవతమ్మ

నవతెలంగాణ- కందనూలు



ఆశ కార్యకర్తలు తిరగబడి ఆ ప్రయత్నాన్ని రద్దు చేయాలని ఆశా వర్కర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కలవతమ్మ డిమాండ్ చేశారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఆశ వర్కర్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కొత్తగా ప్రవేశ పరీక్ష పెట్టే విధానం రద్దు చేయాలని, ఫిక్స్ వేతనం 18000 నిర్ణయించాలని, బీసీజీ సర్వే నిలుపుదల చేయాలని తదితర 24 డిమాండ్లపై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ధర్నా అనంతరం జిల్లా మెడికల్ ఆఫీసర్ డిఎంహెచ్వో వెంకట దాసుకి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కలవతమ్మ మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంను కొత్తగా ప్రవేశపరీక్ష పెట్టాలని ప్రయత్నం చేస్తే ఆశ కార్యకర్తలు తిరగబడి ఆ ప్రయత్నాన్ని రద్దు చేశారు. నూతన కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ఆశా కార్యకర్తలకు ప్రవేశ పరీక్ష పెట్టాలని ప్రయత్నిస్తుంది. దీనితోపాటు రాష్ట్రంలో ఎక్కడలేని జిల్లాలో ప్రయోగాత్మకంగా బీసీజీ సర్వే పేరుతో కొత్త సంస్కరణ తీసుకురావడం జరుగుతోంది. ఉన్న పనులు చేయడానికి సమయం శక్తి సరిపోవటం లేదు. కొత్త కొత్త సంస్కరణలు రాష్ట్ర హెల్త్ కమిషనర్ ఆర్వీ కర్ణన్ గారు ఎగ్జామ్ విధానాన్ని ,బీసీజీ సర్వే విధానాన్ని అమలు చేయాలని ఆశా కార్యకర్తలను ఇబ్బందులు గురి చేస్తున్నారు.ఆశా కార్యకర్తలు గత 19 సంవత్సరాలుగా గ్రామాల్లో బస్తీల్లో బీపీ, షుగర్, థైరాయిడ్ మాతా శిశు సంరక్షణ, కరోనా వంటి విపత్కర అనారోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ప్రజలకు ముందుండి పనిచేస్తున్నారు. నేషనల్ హెల్త్ ఆర్గనైజేషన్ వీరిని హెల్త్ గ్లోబల్ లీడర్ గా గుర్తించారు. అలాంటి స్కిల్ ఆశా కార్యకర్తలకు మళ్లీ నూతన ప్రవేశ పరీక్ష విధానాన్ని తీసుకురావడం చాలా శోచనీయం. ఈ ప్రవేశ పరీక్ష పెట్టడం వల్ల ఆశా కార్యకర్తల్లో భయాందోళనలు ప్రారంభం అయ్యాయి. ఉద్యోగులు తొలగించే విధంగా ఈ పద్ధతి తీసుకురావడం జరిగింది. ఈ ఎగ్జామ్ వల్ల వీరికి ప్రమోషన్స్ గాని ఏఎన్ఎం వెయిటే గాని ఇచ్చే పరిస్థితి లేదు. అలాంటి విధానాన్ని వెంటనే రద్దు చేయాలి. రాష్ట్రంలో ఎక్కడలేని సర్వే బీసీజీ సర్వే (బాసిల్లస్ కాల్మెట్ గురిన్) జిల్లాలో చేయాలని రాష్ట్ర కమిషనర్ నుంచి సర్క్యులర్ రావడం జరిగినది. ఈ బీసీజి సర్వేకు ఒక రూపాయి కూడా పారితోషికం ఇవ్వడం లేదు. అదనంగా జిరాక్స్ ఖర్చులు కూడా ఆశా కార్యకర్తలు భరించేలా చూస్తున్నారు.గతంలో జిల్లాలో ఎన్సీ టెస్టులను ఉచితంగా చేయించారు. ఇప్పుడు బీసీ సర్వే ని కూడా ఉచితంగా చేయించాలని ప్రయత్నాలు జరుగుతున్నాయి. కానీ తెలంగాణ ఆశా వర్కర్స్ ఈ సర్వే చేయడానికి ఒప్పుకోవడం లేదు. కాబట్టి ఈ పద్ధతిని వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరారు.గత ప్రభుత్వం ఆశా కార్యకర్తలకు ప్రతినెల రెండో తేదీన జీతాలు ఇచ్చేది ప్రస్తుత ప్రభుత్వం రెండు మూడు నెలలకు ఒకసారి జీతాలు ఇవ్వడం, నెలలో 15 నుంచి 20 తారీకు లోపు జీతాలు ఇవ్వడం జరుగుతున్నది. దీనివల్ల ఆశా కార్యకర్తలకు ఆర్థిక సమస్యలు వస్తున్నాయి. కాబట్టి ప్రతినెల రెండవ తేదీన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బి ఆంజనేయులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్ మల్లేష్ జిల్లా కోశాధికారి గుంపెల్లి అశోక్ రజిత భాగ్యలక్ష్మి పుష్ప స్వప్న స్వప్న రాములమ్మ రజిత చంద్రమ్మ చంద్రకళ కృష్ణవేణి పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

అసంక్రమిత వ్యాధుల నిర్ధారణలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలి

- జిల్లా వైద్య ,ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్

నవతెలంగాణ- కందనూలు



జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అసంక్రమిత వ్యాధుల స్క్రీనింగ్ మరియు ఆన్లైన్ లో నమోదుపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్య అధికారులు, పర్యవేక్షణా అధికారులు, ఎమ్.ఎల్.ఎచ్.పి.లు, ఏ.ఎన్.ఎమ్. లతో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా కె సుధాకర్ లాల్ మాట్లాడుతూ... అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ మరియు ఆన్లైన్‌లో నమోదు లో ఎటువంటి పొరపాట్లు జరగొద్దన్నారు. మీ మీ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు, వైద్య అధికారులు, పర్యవేక్షణా అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. క్షయ వ్యాధి నియంత్రణలో భాగంగా డాక్టర్ సుధాకర్ లాల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి అపోలో హాస్పిటల్ నుండి వచ్చిన రాంబాబు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కి సన్మానం చేసినారు వారు క్షయ వ్యాధిగ్రస్తులకు సంబంధించిన న్యూట్రిషన్ కిట్లను నేలకు ఒక్కొక్కరికి సుమారుగా 550 నుండి 600 రూపాయల వరకు కలిగిన ఆహారాన్ని ఒక్కొక్క టీవీ సోకిన వ్యాధిగ్రస్తులకు అచ్చంపేట డివిజన్లోని 134 మందికి అందచేయనున్నారు ఈ కార్యక్రమం ప్రతి వ్యాధిగ్రస్తునికి ఆరు నెలల పాటు ఉచితంగా అందజేస్తారు ఈ కార్యక్రమంలో అపోలో హాస్పిటల్కు సంబంధించిన హరిత జావీద్ మురుగేష్ పాల్గొన్నారు అదే విధంగా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు అదే విధంగా డాక్టర్ దాస్ డాక్టర్ భీమా నాయక్ డాక్టర్ రవికుమార్ డాక్టర్ కృష్ణమోహన్ ఆరోగ్య సిబ్బంది వైద్యాధికారులు పాల్గొన్నారు.

కొత్త జీతాలు అమలు చేయకపోతే వైద్య సేవలను స్తంభింప చేస్తాం

- తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ)రాష్ట్ర కార్యదర్శి.పి సురేష్

నవతెలంగాణ నాగర్ కర్నూల్ రూరల్



నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ హాజీమ్ కి సమ్మె నోటిస్ అందజేసిన ఆసుపత్రి కార్మికులు. నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కొత్త వేతనాలను అమలు చేయకపోతే వైద్య సేవలను స్తంభింప చేస్తామని తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియూసి) రాష్ట్ర కార్యదర్శి పి.సురేష్ అన్నారు. గురువారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జీవో నెంబర్ 60 ప్రకారం కొత్త వేతనాలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్.హాజీంకి ఆసుపత్రి కార్మికులు సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా పి.సురేష్ మాట్లాడుతూ:-రాష్ట్రవ్యాప్తంగా జీవో నెంబర్ 60 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం పెంచిన కొత్త వేతనాలు అందుకుంటూ రెండు సంవత్సరాలు పూర్తవుతున్న నాగర్ కర్నూల్ జనరల్ ఆస్పత్రిలో మాత్రం టెండర్ ప్రక్రియకు అనేక ఆటంకాలు ఎదురవుతూ పెండింగ్లో పడిందని అన్నారు. దీని పర్యవసరంగా ఆస్పత్రి కార్మికులు భారీగా ఆర్థికంగా నష్ట పోవడమే కాకుండా చెప్పలేని పని భారంతో కార్మికులు అనారోగ్యాల బారిన పడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టెండర్ ప్రక్రియ పూర్తి కాకున్నా కార్మికులకు వేతనాలు పెంచాలని ఇప్పటికే అనేక పర్యాయాలు కార్మికులు వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టి వైద్యశాఖ అధికారులకు మాజీ,తాజా ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్న కార్మికుల సంక్షేమం పట్టడం లేదని వాపోయారు. ఆస్పత్రి దినదిన అభివృద్ధిలో ఎదుగుతున్న నేపథ్యంలో రోగులకు ప్రజలకు ఇబ్బందులు రాకూడదని దృఢ సంకల్పంతో పారిశుద్ధ్య సెక్యూరిటీ పేషంట్ కేర్ కార్మికులు బాధలను దిగమింగుకొని ఓపికతో సేవలందిస్తున్నారని అన్నారు. 2017 నుండి నేటి వరకు ఒక్క పైసా కూడా జీతం పెరగలేదని కనుక ఇప్పటికైనా కార్మికుల పట్ల మానవత దృక్పథంతో జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. లేనిచో సమ్మెకు వెళ్లాల్సి వస్తుందని అన్నారు.అలాగే పెండింగ్ వేతనం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి కార్మికులు మణెమ్మ,గౌరమ్మ, బాలమణి,మహేశ్వరి,అలివేల, సంతోషమ్మ,మణెమ్మ, రాధా, నాగమణి, బాలకృష్ణ, నిరంజన్, అజ్మీర తదితరులు పాల్గొన్నారు.

పాఠ్యపుస్తకాల పంపిణీ

నవతెలంగాణ- బిజినేపల్లి

ప్రభుత్వ పాఠశాలలలో చదివి ఉన్నతంగా ఎదిగిన వారిని ఆదర్శంగా తీసుకోండి ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్‌మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాలెం గ్రామంలో నూతన పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు. కార్యక్రమంలో బిజిన పల్లి మండల ఎంపీపీ పుప్పాల శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు చంద్రమోహన్ రెడ్డి పూర్ణ చంద్రకళ ఎస్వీ రాజు పాల్గొన్నారు

అనుమతులు లేని మైనింగ్ పై చర్యలు తప్పవు : నాగచైతన్య

నవతెలంగాణ -ఊరుకొండ



అనుమతులు లేని మైనింగ్ పై చర్యలు తప్పవు ఇన్స్పెక్టర్ నాగచైతన్య అన్నారు. ఊరుకొండ మండల కేంద్రం, మండల పరిధిలోని ఊరుకొండ పేట, రాంరెడ్డిపల్లి, నర్సంపల్లి, రాచాలపల్లి గ్రామాల సమీపంలో ఉన్న గుట్టలపై కొంతమంది అక్రమంగా కొనసాగిస్తున్న అక్రమ మైనింగ్,గనెట్లు తదితర రకాలుగా కొండలు పిండి చేస్తుంటే సంబంధిత అధికారులు చూసి చూసినట్లు వ్యవరిస్తున్న తరుణంలో గురువారం ఊరుకొండ పేట శివారులోని 69,70 సర్వే నెంబర్లలో గల అక్రమ మైనింగ్ పనుల్లో రాయల్టీ ఇన్స్పెక్టర్ నాగచైతన్య సంఘటన స్థలానికి చేరుకొని 15 బ్లాకులు సీజ్ చేయడంతో పాటు సదరు యజమానికి నోటీసులు జారీ చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంఆర్ ఐ సతీష్ చంద్ర, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల పిల్లలకు విద్యాసంస్థల్లో పూర్తిగా ఫీజు మినహాయింపు ఇవ్వాలి

నవతెలంగాణ-ఉప్పునుంతల

జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలలో పూర్తిగా ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ అధ్యక్షులు రామచంద్రం, జిల్లా ప్రధాన కార్యదర్శి కాలూరి శ్రీను లు డిమాండ్ చేశారు.జిల్లా డీఈవో ఇచ్చే కన్సెషన్ లెటర్లు కొన్ని ప్రవేటు పాఠశాల యాజమాన్యం ఆమోదించడం లేదు. జర్నలిస్టులకు ఇవ్వలేమని యాజమాన్యాలు తెగేసి చెబుతున్నాయి. దీంతో చేసేదేం లేక పూర్తి ఫీజు చెల్లిస్తున్నారు. వచ్చిరాని లైన్ అకౌంట్లు , చాలిచాలని జీతాలతో జీవితాన్ని నెట్టుకొచ్చే జర్నలిస్టులు పిల్లల ఫీజులు, పుస్త కాలు, బట్టలు, ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారు. జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో రాయితీ ఇచ్చే విషయం పైన జిల్లా కలెక్టర్ , జిల్లా విద్యాధికారి ప్రైవేట్ స్కూల్ యాజమాన్యానికి పూర్తి రాయితీ కల్పించే విధంగా కఠినంగా ఆదేశాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా అచ్చంపేట పట్టణంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలలు జిల్లా విద్యాశాఖ అధికారి ఇచ్చిన రాయితీ లెటర్ ను పట్టించుకోవడం లేదన్నారు. ఇదే పరిస్థితి కొల్లాపూర్, కల్వకుర్తి, నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో కూడా ఉందన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలతో జిల్లా విద్యా అధికారి సమావేశం నిర్వహించినప్పుడు ప్రత్యేకంగా జర్నలిస్టుల పిల్లల ఫీజు రాయితీ విషయంపై చర్చించాలని వారు డిమాండ్ చేశారు

ఎలక్ట్రిక్ బెల్ వితరణ



కోడేరు : మండల పరిధిలోని రేకులపల్లి తండా గ్రామపంచాయతీలోని ప్రాథమిక పాఠశాలకు ఎస్ డబ్ల్యూ ఎస్ ఏ సంస్థ అధ్యక్షుడు సురేష్ నాయక్ సహకారంతో వారి మాతృమూర్తి కేతావత్ లక్ష్మీబాయి ఎలక్ట్రిక్ బెల్ ను ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నరేష్‌కి అందజేశారు.కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ జానకిరమ్,రాజేష్ నాయక్ శ్రీను,రాజు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేటలో నీచమైన సాంస్కృతిని అవలంబింప చేస్తున్న కాంగ్రెస్ : గువ్వల



నవతెలంగాణ-అచ్చంపేట

అచ్చంపేటలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ నీచమైన సాంస్కృతిని అవలంబింపచేస్తుందని మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ఆరోపించారు. ఉద్యమనాయకుడు, మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టడం కాంగ్రెస్ నైతిక చర్య అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా గువ్వల బాలరాజు మాట్లాడారు. బీసీ బిడ్డను పదవి నుండి దింపి ఉన్నత వర్గానికి కట్టపెట్టడం సమంజసం కాదన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజల మద్దతు మాకే ఉంది, అందుకే కాంగ్రెస్ పార్టీనే గెలిపించారంటూ ప్రగల్భాలు పలుకుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే ప్రజల మద్దతుతోనే మున్సిపల్ పీఠాన్ని గెలుచుకోవాలి కానీ, పార్టీ ఫిరాయింపులతో కాదని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వంశీకృష్ణ అక్రమ వసూళ్లు, ఇసుక దందాలకు పాల్పడుతూ సంక్షేమానికి సంక్షోభం చేస్తున్నారన్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ గెలిచిన నాటినుండి నియోజకవర్గంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు, దాడులు చేస్తున్నారనీ మండి పడ్డారు. అవిశ్వాస తీర్మానం పెడితే పెట్టారు కానీ ..చైర్మన్ పీఠాన్ని మాత్రం అగ్ర కులాలకు కాకుండా, అణగారిన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు రమేష్ రావు, కుత్బుద్దీన్, కేటి తిరుపతయ్య, చెన్నకేశవులు, చారకొండ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, నాయకులు అమీనొద్దీన్, శంకర్ మాదిగ, గంట్ల సురేష్, పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాప్ తనిఖీ

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని వివిధ ఫర్టిలైజర్ షాపులను మండల వ్యవసాయ అధికారి నీతిరెడ్డి, రమేష్‌బాబు సహాయ వ్యవసాయ సంచాలకులు నాగర్ కర్నూల్ విత్తనాలు,ఎరువుల దుకాణాలు తనిఖీలు నిర్వహించారు. రాజనారాయణ సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ పాలెం, కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, అడిషనల్ ఆగ్రో రైతు సేవ కేంద్రం, వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, శ్రీ భాగ్యలక్ష్మి ఏజెన్సీస్ ఎరువుల నిలువలను స్టాక్ రిజిస్టర్, ఇన్‌వాయిస్‌లను పరిశీలించారు. తదనంతరం భాగ్యలక్ష్మి ఏజెన్సీస్‌లో పత్తి విత్తనాలు నమూ నాలు సేకరించి మలక్పేట్ ల్యాబ్‌కు పంపించారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నీతి ,వ్యవసాయ విస్తరణ అధికారి ఫరీద్ పాషా ఉన్నారు.

రైతులు అధికారుల సూచనలుపాటించాలి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఖరీఫ్ సీజన్లో రైతులు వేసే పంటలకు వ్యవసాయ అధికారులు సూచించే సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని మండల ఏఈఓ ముజీబ్ రైతులను కోరారు. గురువారం మండల కేంద్రంలోని రైతుల పొలాల వద్దకు వెళ్లి పంటలను ఏఈఓ ముజీబ్ పరిశీలించారు. మొక్కజొన్న పంట వేసిన 48 గంటల్లో కలుపు మందులు పిచికారు చేయాలని తెలిపారు.వరి పంట వేయడం వలన రైతులు నష్టపోతారని ఆయన రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నారాయణపేట
4
శుక్రవారం | జూన్ 14, 2024 | www.navatelangana.com

నేడు దామరగిద్ద మండలంలో..
ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల కేంద్రంలో నారాయణపేట శాసనసభ్యులు డాక్టర్ చిట్టెం పర్ణికారెడ్డి పర్యటించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. శుక్రవారం ఉదయం 11:30గంటలకు ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవం, మధ్యాహ్నం 12:30గంటలకు కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవన భూమి పూజా కార్యక్రమంలో పాల్గొంటారని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. మధ్యాహ్నం 1:30 గం. ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో పాల్గొంటారని తెలిపారు. మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయా కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

బురదమయంగా.. ఎమ్మార్సీ ఆవరణ

నవతెలంగాణ - ధన్వాడ



ఇటీవల కురిసిన వర్షానికి మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఆవరణ బురదమయంగా మారింది. దీంతో కార్యాలయ సిబ్బంది , ఉపాధ్యాయులు కార్యాలయానికి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఎమ్మార్సీ భవనం ఆవరణలో సీసీ బెడ్ ఏర్పాటు చేసి సిబ్బంది, కార్యాలయానికి వచ్చే ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యను పరిశీలించాలని మండల విద్యాధికారి అంజలి దేవి కోరారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



నవ తెలంగాణ - నర్వ

నర్వ మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆదేశించారు. గురువారం నర్వ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రిలో అన్ని రకాల వసతులు, అందిస్తున్న సేవలపై డ్యూటీ ఉన్న డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో మెరుగైన వైద్యాన్ని అందించడంతో పాటు డెలివరీల సంఖ్యను పెంచాలన్నారు. ప్రస్తుతం వర్షాకాలం సీజన్ కావడంతో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండే విధంగా ప్రజలకు అవగాహన కల్పించా లన్నారు. అన్ని రకాల మందులను అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, సిబ్బ ంది ప్రతిఒక్కరూ సమయపాలన పాటించాలని, ఏ ఒక్కరు కూడా వైద్యం అందలేదని తన దృష్టికి వస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, మండల ఉపాధ్యక్షులు శరణప్ప, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి , టీ. రవి కుమార్, రామన్‌గౌడ్,కురుమూర్తి, అయ్యప్ప రెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ కళాశాల ప్రవేశాల కోసం
విద్యార్థులకు అడ్మిషన్ పత్రాల అందజేత



నవ తెలంగాణ - నారాయణపేట

10వ తరగతిలో 9.8 అత్యధిక మార్కులు సాధించిన 9 మంది బీసీ నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు ఇంటర్మీడియట్ కార్పొరేట్ కాలేజ్‌లలో ఉచితంగా చదువుటకు ఎంపికైన విద్యార్థులకు ఎంపిక ధ్రువపత్రాలను బీ సీ జిల్లా అభివృద్ధి శాఖ అధికారి కృష్ణమాచారి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా చదువుటకు ప్రభుత్వం ఎంపిక చేసినందున కళాశాలకి ఎలాంటి ఫీజు ఇవ్వరాదని అన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని తల్లి తండ్రులకు, కళాశాలకి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు, తల్లి తండ్రులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రామకృష్ణకు ఘన సన్మానం



నవతెలంగాణ - నారాయణపేట

భారతీయ సాంప్రదాయ కళలల్లో ఓనమాలతో పాటు మేళకువలు నేర్పి కనుమరుగవుతున్న భారతీయ సాంప్రదాయకళలను నిరంతరం జీవం పోస్తున్నది బాల కేంద్రాలని సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బాలకేంద్రంలో 41రోజుల పాటు గాత్రం, నృత్యం, తబల, చిత్రాలేఖనం, సితార్ కళాంశాలపై నిర్వహించిన వేసవి శిక్షణ శిభిరంలో రామకృష్ణ కళ్యాణి స్వచ్ఛందంగా ముందుకొచ్చి చిన్నారులకు తబలా వాయిద్యంలో ఉచితంగా శిక్షణ ఇచ్చి 41రోజుల పాటు సేవలు అందించారు. అవధూత మఠం కమిటీకి ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎంపికైనందున గురువారం బాలకేంద్రంలో సిబ్బందితో పాటు చిన్నారులు తమ గురువును పూలమాల, శాలువా, జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అక్కల లక్ష్మన్, వసంత్ కుమార్, సంగ నర్సిములు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

- ఏపీఓ సత్య ప్రకాష్



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ సత్య ప్రకాష్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కొల్లూరు నుండి మల్లేపల్లి గ్రామపంచాయతీ రహదారి వరకు మొక్కలు పెంపకం లో భాగంగా కూలీలు చేపట్టే గుంతల తీసే పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని మజీద్, చర్చ్ ప్రభుత్వ కార్యస్థలాల్లో కమ్యూనిటీ భవనం అలాగే ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలలో ఉన్న ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని సూచించారు. ఆసక్తిగల రైతులు పొలాల గట్ల పైన మునగ , కొబ్బరి , నీలగిరి వంటి మొక్కలను నాటేందుకు ముందుకు రావాలని సూచించారు.

ఆశా వర్కర్లకు రూ. 18వేలు చెల్లించాలి

- గౌరవ అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి



నవ తెలంగాణ - నారాయణపేట

ఆశా వర్కర్లకు ప్రతినెల 2వ తేదీలోపు ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని ఆశా వర్కర్ల యూనియన్ గౌరవ అధ్యక్షులు జీ. వెంకట్రామరెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లను ఉద్దేశించి యూనియన్ గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు పరీక్ష నిర్వహించాలని తలపెట్టడం సరైందికాదని అన్నారు. గత 15, 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఆశా వర్కర్లకు కొత్తగా పరీక్షలు నిర్వహించడం అనే ఆలోచన ఏ రకంగానూ ఆమోద యోగ్యం కాదని అన్నారు. ఇలాంటి ఆలోచనలు విరమించు కోవాలని డిమాండ్ చేశారు. ప్రతి నెల 2వ తేదీన వస్తున్న పారితోషకాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 10,12 తేదీల వరకు పారితోషకాలు చెల్లించడం లేదని, ఆశాలు ఎదుర్కొంటున్న ఫిక్స్ వేతనం,

వివిధ పనుల పెం డింగ్ బిల్లుల సమస్యలను ఈ ప్రభుత్వం పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పారితోషకాలని అన్ని పనులకు అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్ప టికీ బకాయి ఉన్న వివిధ రకాల పనులకు సంబంధించిన బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ అధ్యక్షురాలు ఏం. బాలమణి, యూని యన్ కార్యదర్శి గౌరమ్మ, ఆశా యూనియన్ జిల్లా నాయకులు పద్మ, చంద్రకళ, శశికళ, గోవిందమ్మ, జిల్లా లోని అన్ని పీఎస్సీల పరిధి నుంచి ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

హమాలీ కార్మికుల కూలి రేట్లు పెంచాలి

- ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు కిరణ్



మక్తల్ : పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కార్మికులకు కూలీ రేట్లు పెంచాలని ఐ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్షులు ఎస్ కిరణ్ డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ ప్రగతిశీల హమాలీ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ అసోసియేషన్ మక్తల్ అధ్యక్షులు మోహన్ రెడ్డికి వేతన డిమాండ్ నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టీ యూ జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ తేదీ 1-1-2022న చేసుకున్న వేతన ఒప్పందం తేదీ 31- 12 - 2023 వరకు (2సంవత్సరాల)ముగిసిందని, నాడు చేసుకున్న కూలి రేట్ల ఒప్పందం ప్రకారం.. నేడు జీవన పరిస్థితులను నెట్టుకు రావడం చాలా కష్టతరంగా మారిందని పేర్కొన్నారు. నిత్యావసర సరుకుల ధరల ఆకాశానికి తాకుతున్నాయని, వైద్య ఖర్చులు భరించలేనివిగా ఉన్నాయని, పిల్లల స్కూలు ఫీజులు చెల్లించక అవమానాలకు గురవుతున్న పరిస్థితులు లేకపోలేదన్నారు.వచ్చిన వేతనంతో కనీస అవసరాలు తీర్చుకోవడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. నూతన వేతన ఒప్పందం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు లక్ష్మణ్,అయ్యప్ప, ఆనందు,పాండు పాల్గొన్నారు.

కానరాని 'పల్లె వెలుగు' బస్సు..!

- ఇబ్బందుల్లో ఏడు గ్రామాల ప్రజలు విద్యార్థులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు



నవ తెలంగాణ - వంగూరు

కల్వకుర్తి నుంచి ఉమ్మాపూర్ డిండి వెళ్లే పల్లె వెలుగు బస్సు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు బంద్ అవుతుందో ఎవరికీ తెలియని పరిస్థితి ఏర్పడుతోంది అని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వంగూరు మండలంలోని తిప్పారెడ్డిపల్లి గాజరా నిజాంబాద్ ఉమ్మాపూర్ ఉప్పలపాడు మాచినోని పల్లి వెంకటా పూర్ గ్రామాల ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది అవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సీఎం మండలంలో ఇలాంటి పరిస్థితి ఏర్పడితే ఎట్లా అని ప్రశ్నిస్తున్నారు. విద్యార్థులు బస్సు వస్తేనే చదువుకోవడానికి పాఠశాలకు వెళ్లాలి, కానీ బస్సు రాని రోజు ఇన్ని గ్రామాల విద్యార్థులు బడి బందు చేసుకోవాలి లేకపోతే కాలినడక తప్పడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఐదు, ఆరు గ్రామాల ప్రజలు అక్కడ డిండి ఇక్కడ కల్వకుర్తి వెళ్లాలి అంటే బస్సు వస్తే తప్ప ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడుతుందని తమ గ్రామాలకు బస్సు రావడానికి అధికారులు, పాలకులు కానీ పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు అంటు న్నారు. టూ వీలర్ ఫోర్ వీలర్ ఉన్న ఎక్కడికైనా సజావుగా వెళ్లి వస్తున్నారు. ఏ వాహనాలు లేని మా కష్టాలు ఎవరికి తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్సు రాకపోతే విద్యార్థుల చదు వులు కొనసాగేది ఎట్లా అని ప్రశ్నిస్తున్నారు. ఇప్ప టికైనా అధికారులు , ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని బస్సు నడిపే విధంగా చర్యలు తీసుకో వాలని ఆయా గ్రామాల ప్రజలు, విద్యార్థులు కోరు తున్నారు.

ఎంపీ మల్లురవికి ఘన సన్మానం



నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవిని గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వంగా కలిశారు. అనంతరం ఎంపీ డాక్టర్ మల్లు రవిని శాలువా కప్పి పూలదండతో సన్మా నించారు. ఈ కార్యక్రమంలో జెట్టి ధర్మరాజు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సల్వాది వెంకటయ్య బోయ రాజి ,నాగరాజు, జంపయ్య, మేక వెంకటేష్, కే ఉమేష్, మిద్దె రమేష్, పి. రామకృష్ణ , రాముడులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

దివంగత మాజీ ఎమ్మెల్యేకి ఘన నివాళి



అమరచింత : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే దివంగత కొత్తకోట దయాకర్ రెడ్డి ప్రథమ వర్ధంతిని గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుపుకున్నారు. పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో దివంగత కొత్తకోట దయాకర్ రెడ్డి చిత్రపటానికి మాజీ ఎంపీటీసీ తిరు మలేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే కొత్తకోట సీతాదయాకర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం పట్టణంలోని జీఎంఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోడీ మనోహర్రాజు, ఫయాజ్, మైనద్దీన్, చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ..
పనులను వేగవంతం చేయాలి : ఎస్పీ



నవతెలంగాణ - నారాయణపేట

నారాయణపేట నూతన రూరల్ పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ సూచించారు. గురువారం నారా యణపేట నూతన రూరల్ పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ పనులను ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ నిర్మాణ పనులు వేగవంతంగా చేయాలని సూచించారు. ఎస్ హెచ్ ఓ గది, పోలీసుల విశ్రాంతి గది, రిసెప్షన్, పోలీస్ స్టేషన్ ఆవరణ లో ఫిర్యాదు దారులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, పోలీస్ స్టేషన్ల ఫినిషింగ్ వర్క్ త్వరగా కంప్లీట్ చేయాలని కాంట్రాక్టర్ కు, పోలీసు అధికారులకు ఆదేశించారు. ఎస్పీతో పాటు మరికల్ సీఐ రాజేందర్ రెడ్డి, ధన్వాడ ఎస్సై రమేష్, రూరల్ ఎస్ఐ కృష్ణదేవ్ తదితరులు ఉన్నారు.

మండలానికి ఐదుగురు జీహెచ్ఎంలు

నవ తెలంగాణ - నర్వ

ఎన్నో ఏళ్లుగా ఇన్‌చార్జీ జీహెచ్ఎంలుగా కొనసాగిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు ఎట్టకేలకు విద్యాశాఖ అధికారులు నూతన జీహెచ్ఎంలను నియమించారు. గురువారం నర్వ మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని పాతర్ చెడ్,పెద్ద కడుమూర్, ఉందే కోడ్, కల్వాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు నూతన జీహెచ్ఎంలుగా కేటాయించడంతో పదవీ బాధ్యతలు స్వీకరించారు. నర్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎస్ రామకృష్ణ (మ్యాథ్స్ జెడ్పీ.హెచ్.ఎస్ టంకర), పాతర్చేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సి రాజశేఖర్ (ఫిజికల్ సైన్స్ జడ్పీహెచ్ఎస్ కొత్త మొల్గర),పెద్ద కడుమూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఎస్ భాగ్యలక్ష్మి (తెలుగు జిహెచ్ఎస్ (జి)మహబూబ్ నగర్), కల్వల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సి చంద్రశేఖర్ (బయోలాజికల్ సైన్స్ నాగల్ కడుమూర్), జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉందేకోడుకు బీ. రామ్‌రెడ్డి (మ్యాత్స్ జడ్పీహెచ్ఎస్ గండీడ్)లు జీహెచ్ఎంలుగా బాధ్యతలు స్వీకరించారు. గత కొంతకాలంగా ఇన్‌చార్జీ జీహెచ్ఎంలతో కొనసాగిన పాఠశాలలకు అన్నింటికీ గజిటెడ్ హెడ్మాస్టర్ లను కేటాయించడం పట్ల ప్రజా ప్రతినిధులు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

పకడ్బందీగా సర్వే చేయండి



నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామాలలో మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరాపై ఇంటింటికీ వెళ్లి పూర్తి స్థాయిలో సమాచారం సేకరించి పకడ్బందీగా సర్వే చేయాలని ఎంపీడీవో ధనంజయగౌడ్ సూచించారు. గురువారం మండల పరిధిలోని బిజ్వా ర్, మొగ్దుంపూర్ గ్రామాలలో జరిగే సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళ్లి మిషన్ భగీరథ కుళాయిలు ఉన్నాయా.. నీరు సక్రమంగా వస్తున్నాయా లేదా కుటుంబ సభ్యుల వివరాలతో పాటు తదితర అంశాలను అడిగి వివరాలను నమోదు చేయాలని సూచించారు. జరుగుతున్న సర్వేలో భాగంగా సర్వర్ సమస్యలు ఏర్పడుతుందని సమాచారం. దీంతో సకాలంలో వివరాలను నమోదు చేయడంలో ఆలస్యం జరుగుతున్నట్లు సమాచారం ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాంగ హక్కులు కల్పించాలి

- బీ.సీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ దన్నోజు అరవింద్ చారి



నవతెలంగాణ - కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గురువారం రోజున బీసీ సంఘాల సమావేశంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బీ.సీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా కన్వీనర్ దన్నోజు అరవింద్‌చారి ఈ సందర్భంగా మాట్లా డుతూ బీసీలకు రా జ్యాంగ హక్కులను కల్పిం చాలని డిమాండ్ చేశారు. పార్ల మెంటులో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్టసభల్లోరిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు, బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసి, ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు ప్రవేశపెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజు, నవీన్, రాజేష్, జనార్ధన్, మల్లేష్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఇంటిగ్రేటెడ్ శిక్షణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ పరీక్షలు (ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ) - 2025కు తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు రెసిడెన్షియల్ విధానంలో ఇంటిగ్రేటెడ్ శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు కోరుతున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల కుటుంబ వార్షికాదాయం రూ.3 లక్షలు మించరాదని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అభ్యర్థులు http://study Circle.cgg.gov.in లేదా http://twd. Telangana.gov.in వెబ్సైట్లో ఈ నెల 30లోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆబ్జెక్టివ్ టైప్ ఆప్టిట్యూడ్ పరీక్ష ద్వారా ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాదులోని రాజేంద్రనగర్‌లో ఉన్న గిరిజన ఐఏఎస్ స్టడీ సర్కిల్లో రెసిడెన్షియల్ పద్ధతిలో ఇంటిగ్రేటెడ్ గైడెన్స్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 6281766534 నంబర్లో కార్యాలయ పని దినాలలో సంప్రదించాలని కోరారు.

లక్కీ డిప్ ద్వారా విద్యార్థుల ఎంపిక



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లాలోని బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో ఉచితంగా విద్యను అభ్యసించేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులను నిబంధనల ప్రకారం లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసినట్లు ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ జిల్లా అధికారి హృదయ రాజ్ తెలిపారు. గురువారం ఐడీఓసీ సమావేశపు మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ పాఠశాలల్లో చదివేందుకు దరఖాస్తు చేసుకున్న 18 మంది విద్యార్థుల్లో ఐదుగురిని లక్కీ డిప్ విధానంలో ఎంపిక చేశారు. మూడవ తరగతిలో చేరేందుకు ఆరుగురు దరఖాస్తు చేసుకోగా ఇద్దరినీ, ఐదవ తరగతిలో చేరేందుకు 9 మంది దరఖాస్తు చేసుకోగా ఇద్దరినీ, ఎనిమిదవ తరగతిలో చేరేందుకు ముగ్గురు దరఖాస్తు చేసుకోగా ఒక్కరిని ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిణి ఇందిర, గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో అలంపూర్

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి
- సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు

నవతెలంగాణ - ఉండవల్లి

పాలకుల నిర్లక్ష్యం కారణంగా అల్లంపూర్ అభివృద్ధికి నోచుకోలేదని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి అన్నారు. గురువారం ఉండవల్లి మండల కేంద్రంలోని ఐటీఐ కళాశాలలో సీపీఐ(ఎం) పార్టీ రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్ ఆధ్వర్యంలో పార్టీ నిర్మాణం - చరిత్రపై తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) రాజకీయ శిక్షణ తరగతులు మండల కార్యదర్శి సింగరాజు మద్దిలేటి అధ్యక్షతన కొనసాగించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వెంకటస్వామి మాట్లా డుతూ అలంపూర్ నియోజకవర్గం ప్రజలకు అనేక సమ స్యలు ఎదుర్కొంటున్నారని, నియోజవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని చెప్పిన పాలకులు ఆర్డీఎస్‌ను గాలికి వదిలేశారని, తుమ్మిల లిఫ్ట్ ఇరిగేషన్ పేరుతో పూర్తిస్థాయిలో పనులు చేయకుండా నియోజకవర్గం అదోగతి పాలు చేశారని విమర్శించారు. అలంపూర్ చౌరస్తా లో వంద పడకల ఆసుపత్రి ప్రారంభించి గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు వైద్యాన్ని అందించడంలో విఫల మయ్యారని, నియోజవర్గ ప్రజలకు అత్యవసర సేవలు అందుబాటులో లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వాపో యారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి అల్లంపూర్ చౌరస్తా వంద పడకల ఆసుపత్రిని వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సమస్యలపై పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నిరుపయోగంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రజల సౌకర్యార్థం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌ను ప్రస్తుతం ఎమ్మెల్యే పనులు మొత్తం ఇతర ప్రాం తాల నుంచి చేయడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. నియోజవర్గంలోని రైతులకు సరైన విత్తనాలు అందించాలని, ఖరీఫ్ సీజన్లో రైతులకు అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, జీ. రాజు, మండల కార్యదర్శి బీ. నర్సింహులు, వెంకటేశ్వర్లు, చిన్న రాముడు, వెంకటేష్, ఉండవల్లి, అల్లంపూర్, మానవపాడు మండలాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



హస్తకళ కళాకారుల వివరాల సేకరణ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, కలెక్టర్ బీ. ఎం. సంతోష్ ఆదేశాల మేరకు.. జిల్లాలోని హస్త కళ కళాకారుల వివరాలను సేకరిస్తున్నట్లు చేనేత, జౌళి శాఖ జిల్లా సహాయ సంచాలకులు గోవిందయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కళాకారులు హస్తకళలకు సంబంధించి ఏమైనా వస్తువులు తయారు చేసినచో వాటి వివరాలు, ఫోన్ నెంబర్లను ఈ నెల 20 లోగా గద్వాలలోని ఐ డీ ఓ సీలో ఉన్న తమ కార్యాలయంలో సమర్పించాలని కోరారు. దరఖాస్తు చేసుకున్న అర్హులైన కళాకారులకు గుర్తింపు కార్డులు అందించి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధ సందర్భాల్లో నిర్వహించే కార్యక్రమాలకు అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని హస్తకళ కళాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ



మల్దకల్ : మండలంలోని బిజ్జారం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం నోట్ పుస్తకాలు, దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మల్దకల్ ఎంపీపీ వై. రాజారెడ్డి మాట్లాడుతూ భావితరాలకు ఉపయోగపడేలా పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు.చదువుతోనే విద్యార్థుల జీవితాలు బాగుపడతాయని, చదువే విద్యార్థి ప్రగతికి మెట్టు అని అన్నారు. ప్రతి విద్యార్థి తమ తల్లిదండ్రుల కష్టాన్ని, వారి ఆశయాలను గుర్తించి కష్టపడి చదివి వారి కలలను నెరవేర్చేందుకు ప్రతి విద్యార్థి చదవాలన్నారు.విద్యార్థులు తమ విలువైన సమయాన్ని వృథా చేయకుండా, చెడు అలవాట్లకు బానిస కాకుండా చదువుపై దృష్టిసారి ంచాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు జీ.మహేష్, టీ నర్సిం హులు, ఎన్.విజయ్ భాస్కర్, బీ.శ్రీనివాసులు, బీ.వెంకటయ్య, సాయన్న, భరత్ కుమార్, మస్తాన్, భాగ్యలక్ష్మి, రత్నమాల, అప్షేశ దేవి, విద్యార్థి, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలి

- బీఎస్పీ గద్వాల జిల్లా ఇన్‌చార్జ్ బందారి రాజు



మల్దకల్ : రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేపట్టాలని బహుజన్ సమజ్ పార్టీ గద్వాల్ జిల్లా ఇన్‌చార్జ్ బందారి రాజు అన్నారు. గురువారం మల్దకల్ మండల కేంద్రంలోని ఓ ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని, రైతు భరోసాను తక్షణమే అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ లేని పాలన కొనసాగిస్తుందని విమర్శించారు. ప్రజా ప్రభుత్వ వ్యతిరేక, ప్రజా సమస్యలపై పోరాటంపై పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. పేదలకు పక్కా ఇండ్లు మంజూరు చేయకుండా కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీపై ప్రజా పోరాటం తప్పదన్నారు. తక్షణమే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో జిల్లా కలెక్టర్ కార్యాల యాల ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ సీనియర్ నాయకులు వెంకటేష్ నాయక్, నాయకులు గోవింద్ రాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

జీహెచ్ఎంగా వెంకటేశ్వరరావు

నవతెలంగాణ - ధరూర్



కేటీదొడ్డి మండలం కొండాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీహెచ్ఎంగా కోయిల దిన్నె వెంకటేశ్వరరావు గురు వారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ధరూర్ మండలం రేవులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న ఆయన పదోన్నతిపై జీహెచ్ఎంగా కొండాపూర్‌కు వచ్చారు. నూతన జీహెచ్ ఎంను పాఠశాల ఉపాధ్యాయులు కేసరి నారాయణ, శ్రీకాంత్ రెడ్డి,సువర్ణలు మర్యాద పూర్వకంగా కలిశారు. విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో జీహెచ్ఎం వెంకటేశ్వరరావు చేతుల మీదుగా విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.

ఏకరూప దుస్తుల పంపిణీ



గట్టు : మండలంలోని ఎల్లందొడ్డి , సల్కాపురం గ్రామాల్లో గురువారం పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులను డీఆర్డీఏ అడిషనల్ పీడీ నర్సింహులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాల పరిసరాలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీ ఆర్ డీ ఏ డీపీఎం రామ్మూర్తి , ఏపీఎం సాంబశివుడు, సీసీ జ్యోతి, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకొని యువకుడి మృతి

నవతెలంగాణ - నాగర్ కర్నూల్ (క్రైమ్)

తన సొంత బట్టల షాప్‌లోనే యువకుడు ఉరేసుకున్న ఘటన బుధవారం అర్ధరాత్రి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వెలుగుచూసింది. నాగర్ కర్నూల్ మండల పరిధిలోని బొందలపల్లి గ్రామానికి చెందిన అశోక్ రెడ్డి (25) గత నాలుగు నెలల కిందట నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని నాగనూలు చౌరస్తాలో "బ్యాడ్ బాయ్స్" అనే బట్టల షాప్‌ను ప్రారంభోత్సవం చేశాడు. ఇంట్లో ఆర్థిక పరిస్థితుల కారణంగా, వ్యాపార లావాదేవీలలో నష్టాలు రావడం కారణంగా, అప్పుల బాధ తట్టుకోలేక తనసొంత బట్టల షాపులోనే అర్ధరాత్రి ఫ్యాన్ కు ఉరేసుకొని మృతి చెందాడని చుట్టు ప్రక్కల వారు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు గురువారం ఉదయం సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోవర్ధన్ తెలిపారు. ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఆశావర్కర్లకు పరీక్షను రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నరసింహ

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



ఆశా వర్కర్లకు నిర్వహించ తలపెట్టిన పరీక్షను రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆశా వర్కర్ల యూనియన్ పిలుపు మేరకు గురువారం జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట జిల్లాలోని ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించి కలెక్టర్ బీ.ఎం సంతోష్‌కి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ జిల్లా కార్యదర్శి వీవీ నరసింహ మాట్లాడుతూ 2023లో ఆశా వర్కర్లు సమ్మె చేసిన సందర్భంగా అప్పటి ప్రభుత్వం స్పందించి అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో సమ్మెను వాయిదా వేయండి ఎన్నికల అయిన తర్వాత సమస్యలు పరిష్కరిస్తామని రాతపూర్వకంగా యూనియన్‌తో చర్చలు జరిపి చెప్పడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సమస్యలు పరిష్కరించడంలో ఇచ్చిన హామీల అమలు చేయడంలో నిర్లక్ష్య ధోరణిని అవలంభిస్తుండడంతో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించినట్లు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఆశాలకు నిర్వహించేందుకు తలపెట్టిన పరీక్షను రద్దు చేయాలని, పనికి తగ్గ పారితోషకాలు కాకుండా ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. 2021 సంవత్సరంలో జీతాలు పెంచిన సందర్భంగా ఆరు నెలల ఏరియాస్ పెండింగ్లో ఉందని, దాన్ని తక్షణమే చెల్లించాలన్నారు. మూడు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న డ్రస్ అలవెన్సులు ఇవ్వాలని, ఆశలు ప్రమాదం జరిగి మరణిస్తే రూ.50 వేలు, మట్టి ఖర్చులకు, అలాగే ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. ఆశాలపై జరుగుతున్న వేధింపులు అరికట్టాలన్నారు. ప్రభుత్వ దవఖానాలో ఆశాలకు రెస్ట్ రూమ్ ఏర్పాటు చేసి , తక్షణమే రిజిస్టర్లు ఇవ్వాలని, స్కూటమ్మి డబ్బాలు ఆశాలతో తెప్పించరాదని, అర్హులైన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎంలు, జీఎన్ఎం లో ప్రమోటు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వాలని, ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేరు నరసింహ, ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి సునీత , నాయకులు పద్మ, కాంతమ్మ , మాధవి , సరస్వతి , సుజాత , విజయమ్మ , నాగేశ్వరమ్మ , మమత , నాగ ప్రమీల , జయమ్మ , సుజాత , రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన మాజీ ఎంపీటీసీ



నవ తెలంగాణ - వెల్దండ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని వెల్దండ మండలం చెరుకూరు గ్రామ మాజీ ఎంపీటీసీ భీమయ్యగౌడ్ , మాజీ ఉపసర్పంచ్ నరసింహ, ఎస్బీఐ మినీ బ్రాంచ్ నిర్వాహకుడు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అలిలొద్దీన్‌లు గురువారం కలిశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రిగా కృషి చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు.

జీహెచ్ఎంగా పీ.భాస్కర్



గట్టు : మండలంలోని చింతలకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జీహెచ్ఎంగా పీ. భాస్కర్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. వనపర్తి జిల్లా రంగాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఆయన పదోన్నతుపై చింతలకుంటకు జీహెచ్ఎంగా వచ్చారు. నూతన జీహెచ్ఎంకు పాఠశాల ఉపాధ్యాయులు ఆగస్టిన్, ప్రహ్లాద్, జగదీష్, వీరన్న, ఐలప్ప, మహేష్ తదితరులు ఉపాధ్యాయులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం పాఠశాలలోని విద్యా సంవత్సరం ప్రారంభం కాలంతో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను జీహెచ్ఎం చేతుల మీదుగా పంపిణీ చేశారు.

దడపుట్టిస్తున్న ఉల్లిగడ్డ , టమాట ధరలు

- ఆందోళనలో పేద, మధ్యతరగతి ప్రజలు



గట్టు : ప్రతినిత్యం కూరలలో ఉపయోగించే ఉల్లిగడ్డ, టమాట ధరలు ఆకాశాన్ని అంటాయి. ఏ వంట చేసిన తప్పకుండా కూరగాయలతో పాటు ఆకుకూరల వంటల్లో ఇతర ఏ కూర చేయాలన్న మహిళలకు ఇంట్లో తప్పకుండా టమాట, ఉల్లిగడ్డ ఉండాల్సిందే. అలాంటి టమాటా ఉల్లిగడ్డ ధరలు సామాన్య ప్రజలకు అందనంత దూరంలో ఆకాశాన్ని అంటాయి. ప్రస్తుతం మార్కెట్లో మిగతా కూరగాయల ధరల కంటే టమాటా , ఉల్లిగడ్డ ధర విపరీతంగా పెరిగింది. కేజీ టమాట రూ.80 రూపాయలు వరకు పలుకుతోంది. అదేవిధంగా రూ. 30 రూపాయలు ఉన్న ఉల్లిగడ్డ రూ. 40 నుంచి 50రూపాయల వరకు ధర పలుకుతోంది. ఈ విధంగా ఉల్లిగడ్డ, టమాటలను ప్రతినిత్యం ఉపయోగించే ఆహారపు వస్తువుగా ఎంతో ప్రాముఖ్యత ఉన్నది. ఎలాంటి కూరగాయలలో రుచి కోసం వేసుకోవడానికి ఉపయోగించే టమాట, ఉల్లిగడ్డ ధరలు అమాంతం పెరగడంతో సామాన్య ప్రజలు కొనుగోలు చేసి తినలేని పరిస్థితి నెలకొంది. రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలు కూలి కాయ కష్టం ప్రతిరోజు శ్రమ దోపిడీ చేసి కాయ కష్టం చేసినప్పటికీ తినపోతే తిండి లేదు.. అమ్మబోతే అడవి అన్న చందంగా పేద ప్రజలు కొట్టుమిట్టాడుతున్నారు, పరిస్థితులకు అనుకూలంగా వర్షాభావ పరిస్థితులు ఇటీవల అకాల వర్షాలతో ఉల్లిగడ్డ , టమాటా ధరలు పెరుగుతున్నట్లు మార్కెట్లో దిగుమతి తగ్గిపోవడంతో ధరలు పెరిగాయని వ్యాపారస్తులు అంటున్నారు. నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాల్సిన కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అసమర్థత వలనే కూరగాయలు, ఆకుకూరల ధరలతో పాటు కిరాణం షాపుల్లో పప్పు, ఉప్పు, నూనె ధరలు పెరిగిపోతున్నాయని పేద, మధ్య తరగతి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాలు ధరలను అదుపు చేయవలసిన బాధ్యత ఉన్నప్పటికీ ప్రభుత్వాల అసమర్థత వల్లనే ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఉల్లిగడ్డ, టమాట ధరలతో పాటు పచ్చిమిరపకాయలు, క్యాప్సికం, ఆకుకూరలు ధరలు దడపుట్టిస్తున్నాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పెరుగుతున్న నిత్యావసర ధరలను నియంత్రించాలని, పెరిగిన టమాట ,ఉల్లి ధరను తగ్గించాలని పేదప్రజలు కోరుతున్నారు.

ఎస్బీఐ మేనేజర్‌కు ఘన సన్మానం



నవ తెలంగాణ - వెల్దండ

వెల్దండ ఎస్బీఐ శాఖలో మేనేజర్‌గా పనిచేసిన రాములు బదిలీపై అచ్చంపేట మండలం మున్ననూరుకు వెళ్లారు. ఈ సందర్భంగా గురువారం వెల్దండ ఎస్బీఐ బ్యాంకులో నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో బ్రాంచ్ మేనేజర్ రాములను ఘనంగా సన్మానించారు. బ్రాంచ్ మేనేజర్ రాములకు నూతన బ్రాంచ్ మేనేజర్ దేవేందర్ పవర్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది , వేదవతి, శిరీష,మనోజ్ , భాస్కర్, ఉస్సేన్, భిక్షపతి,రవి శ్రీనివాస్, జహేద, అల్వాల్, సల్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గుడ్డెందొడ్డి రిజర్వాయర్ నుంచి నీటి విడుదల

- జెడ్పీ చైర్ పర్సన్ సరిత



ధరూర్ : గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు ఎగువన కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరదకు జూరాల ప్రాజెక్టు కింద నిర్మించిన నెట్టెంపాడు ఎత్తిపోతల పథకంలోని గుడ్డెందొడ్డి రిజర్వాయర్ నుంచి జెడ్పీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్‌చార్జీ సరిత గురువారం నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నడిగడ్డ వరప్రదాయినిగా నెట్టెంపాడు ప్రాజెక్టుకు పేరుందని. గద్వాల, అలంపూర్ నియోజకవర్గాలకు ప్రాణధారగా నిలిచిందని అన్నారు. ఎత్తిపోతల పరిధిలో గుడ్డెందొడ్డి ర్యాలంపాడుతో పాటు ఆరు రిజర్వాయర్లు సాగునీటితో నింపి రైతులకు సాగుకు అనుకూలం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పద్మ వెంకటేశ్వర రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అమరావాయి కృష్ణారెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సీసాలు వెంకట్ రెడ్డి,మధుసూదన్ బాబు,అల్వాల రాజశేఖర్ రెడ్డి, చిన్నపాడు మాజీ సర్పంచ్ ఆంజనేయులు, గుడ్డెందొడ్డి ఎంపీటీసీ సహదేవుడు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, డీఆర్.శ్రీధర్, గుడ్డెందొడ్డి నర్సింహులు, ఉప్పేరు సుభాస్, ధరూర్ కుర్వ శ్రీనివాసులు, చింతరేవుల సురేష్, వానపల్లే ఎంపీటీసీ ప్రహ్లాద, ఇసుక పరుశ ఉన్నారు..

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ - వెల్దండ

మండల కేంద్రానికి చెందిన మెకానిక్ పాండు కుటుంబానికి వెల్దండ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం రూ. 12 వేల ఆర్థిక సహాయం అందజేశారు. బాధిత కుటుంబాన్ని మెకానిక్ అసోసియేషన్ సభ్యులు పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో యాదయ్య గౌడ్ , గణేష్ ముదిరాజ్ దేవేందర్ రెడ్డి , మహేష్ యాదవ్ ,సురేష్ ,మహేష్ గౌడ్‌తోపాటు తదితరులు ఉన్నారు.

